
# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 20 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 13 - జూలై- 2025


## విద్యుత్ ఉద్యోగుల కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా సాయిబాబు



# పరవళ్లు తొక్కుతున్న గోదావరి

ధవళేశ్వరం దగ్గర 175 గేట్ల నుంచి

6 లక్షల క్యూసెక్కులు వరద సముద్రంలోకి విడుదల

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా యంత్రాంగం హెచ్చరిస్తోంది.

గోదావరికి వరద పోటు - ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

అమరావతి : ఎగువ నుంచి వస్తున్న వరదతో గోదావరి పరవళ్లు తొక్కుతోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటిమట్టం 10 అడుగులకు చేరుకుంది. 6 లక్షల క్యూసెక్కులు ఉన్న వరద ప్రవాహం మిగతా..2లో



## ఏపీలో 5 నగరాలకు కేంద్రం 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు... విశాఖకు 'మినిస్టీరియల్' అవార్డు

ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు ప్రకటించిన కేంద్రం

విశాఖ, గుంటూరు, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి నగరాలకు అవార్డులు

పరిశుభ్రత అంశంలో అవార్డులు

అమరావతి : ఏపీలోని 5 నగరాలు 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ ఏడాది 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి నగరాలు పరిశుభ్రత విషయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. మిగతా..2లో




## ఘనంగా నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవం




హైదరాబాద్ : న్యాయవాద వృత్తిలో ఉన్నత నైపుణ్యాలు మాత్రమే కాకుండా, సృజనాత్మకత, నిర్మాణాత్మకత లతోనే విజయాలు సాధ్యమవుతాయని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవై పేర్కొన్నారు. నల్సర్ న్యాయ విశ్వవిద్యాలయం లో శనివారం నిర్వహించిన 22వ వార్షిక స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ న్యాయ వ్యవస్థ ప్రయోజనం కోసం ఉత్తమ న్యాయవాదులను కాపాడు కోవడంతోపాటుగా వారిని పెంపొంది ంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్నేహితులు, కుటుంబం పుస్తకాలు, అభిరుచులు, ఆరోగ్యం, ఊహ అని ఐదు ముఖ్యమైన విషయాలను అన్నివేళలా చెక్కుచెదరకుండా ఉంచుకోవాలని ముఖ్య అతిథిగా కాకుండా ఒక సంరక్షకుడుగా ఈ మాటలు చెబుతున్నానని అన్నారు.

### అందువల్లే రేవంత్ సీఎం అయ్యారు : మంత్రి సంచలన వ్యాఖ్యలు

న్యాయ శాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించిన పలువురు విద్యార్థులకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పత్రాలను అందజేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ ఛాన్సలర్ జస్టిస్ సుజోయ్ పాల్, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం, వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. వాసంతి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు, పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు, న్యాయ ప్రముఖులు ఈ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రాష్ట్రంలో ఉండేది తక్కువ.. ఢిల్లీలో ఎక్కువ




- సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ జపం చేయడం తప్ప పాలన తెలీదంటూ కవిత విమర్శించారు.
- ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే అని ఆరోపించారు.

రంగారెడ్డి, జులై 12: జిల్లాలోని కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా..2లో

## రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

- తెలంగాణలో స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్ఘాటించారు.
- 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్‌కి వెళ్తున్నాయని వివరించారు.
- రాష్ట్రం వాహన సారథిలోకి ఎంట్రీ అయిందని చెప్పారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని మంత్రి ప్రభాకర్ తెలిపారు.



నల్లగొండ: తెలంగాణలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇవాళ(శనివారం) నల్లగొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణలో 17 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్‌కి వెళ్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్రం వాహన సారథిలోకి ఎంట్రీ అయిందని చెప్పారు. మిగతా..2లో

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు రెండ్రోజుల పర్యటన
- కేంద్రమంత్రులతో భేటీలు
- రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ
- ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై మిగతా..2లో

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు స్పందన

- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు.
- తుది నివేదిక అనంతరం మాత్రమే పూర్తిస్థాయిలో స్పందన ఇవ్వడం సమంజసం అవుతుందని వివరించారు
- నిర్ణయాలకు తాడితత్వం వద్దు - రామ్మోహన్ సూచన ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం తక్షణ నిర్ణయాలు



అమరావతి : ఏఏఐబీ ప్రాథమిక నివేదికపై స్పందనఅహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఇటీవల 15 పేజీల నివేదిక సమర్పించింది. దీనిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. నిర్ణయాలకు తాడితత్వం వద్దు - రామ్మోహన్ సూచన ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం తక్షణ నిర్ణయాలు తీసుకోవడం తగదు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. తుది నివేదిక వచ్చే వరకు అధికారాలు, ప్రజలు వేచి చూడాలని విజ్ఞప్తి చేశారు. పైలట్లపై పూర్తి విశ్వాసం భారత పైలట్లు ప్రపంచంలోనే అత్యుత్తములు అని కొనియాడారు. విమానయాన రంగం వారి శ్రమపైనే ఆధారపడి ఉందని, వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. నివేదికలో కీలక అంశాలు మిగతా..2లో

## ఏపీలో వైసీపీ నేతలు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారు..

- వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రప్పా రప్పా అనడంలో ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా మీ భాషా అదేనా అని మంత్రి డీబీవీ స్వామి ప్రశ్నించారు.



పార్వతీపురం (మన్యం జిల్లా): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రప్పా రప్పా అనడంలో ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా మీ భాషా అదేనా అని ప్రశ్నించారు. వైసీపీని ప్రజలు ఎప్పుడో మానసికంగా నరికి అవతల పడేశారని విమర్శించారు. ఇవాళ(శనివారం) మన్యం జిల్లాలో మంత్రి పర్యటించారు. మన్యం జిల్లా కేంద్రంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి డీబీవీ స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బొనేల విజయచంద్ర, కూటమి నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. యథా రాజా తథా ప్రజా అనే చందంగా రాష్ట్రంలో మిగతా..2లో

## దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా 'వికసిత్ భారత్' సాధ్యం కాదు

### కేరళలో అమిత్ షా పర్యటన

- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతామని వెల్లడి
- కేరళ అధికార, ప్రతిపక్షాలపై విమర్శల వర్షం


మిగతాది 2లో

ఢిల్లీ : దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా 'వికసిత్ భారత్'? సాధ్యం కాదు అని కేంద్ర హోంమంత్రి అమిత్? షా అన్నారు. శనివారం కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని, మొరార్జీ భవన్?ను ప్రారంభించిన ఆయన, అక్కడి అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. సీపీఎం నేతృత్వంలోని ఎల్?డీఎఫ్?, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్?లు రాష్ట్రంలో అవినీతిని సృష్టించాయని, బుజ్జగింపు రాజకీయాలను

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL
ఆదివారం- 13 - జూలై- 2025

## ఏపీలో 5 నగరాలకు కేంద్రం 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు... విశాఖకు 'మినిస్టీరియల్' అవార్డు

ఇందులో విశాఖ నగరానికి' స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్' అవార్డు దక్కగా... విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు 'స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్' కేటగిరీలో ఎంపికయ్యాయి. రాజమండ్రి నగరం రాష్ట్రస్థాయి మినిస్టీరియల్ అవార్డుకు ఎంపికైంది. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించే ఈ సర్వేలో పట్టణాల్లోని పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పౌరుల సహకారం, స్థిరమైన పరిష్కారాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. విశాఖపట్నం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నగరాల పౌరులను, స్థానిక సంస్థలను అభినందించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రాష్ట్రంలో పరిశుభ్రతపై అవగాహనను మరింత పెంచేందుకు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏపీలో వైసీపీ నేతలు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారు..

విపక్ష పార్టీ వైసీపీ పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలు వైసీపీని ఎప్పుడో ఛీత్కారించారని అయినా ఆ పార్టీ నేతల్లో మార్పు రావడం లేదని మండిపడ్డారు. జగన్‌కి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా.. 151 నుంచి 11 సీట్లకు పడిపోతే వారి పరిస్థితి ఇంకా అర్థం కావడం లేదని విమర్శించారు. పదిమంది కలిసి గుంపులుగా వెళ్లి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏపీలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ నేతలు కారకులు అవుతున్నారని మంత్రి బాల వీరాంజనేయ స్వామి మండిపడ్డారు.

### వైసీపీ నేతలకి ఇంకా బుద్ధి రావడం లేదు: కొనకళ్ల నారాయణ

గత ఎన్నికల ఫలితాల్లో జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ, అవినీతి పరిపాలనకు ప్రజలు గుణపాఠం చెప్పి.. ప్రతిపక్ష హోదా దక్కకుండా.. ఘోరంగా ఓడించారని.. అయినా వారికి బుద్ధి రావడం లేదని ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ విమర్శించారు. ఇవాళ(శనివారం) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో కొనకళ్ల నారాయణ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కనీవినీ ఎరుగని రీతిలో కూటమి ప్రభుత్వానికి అత్యంత అధిక మెజార్టీతో అధికారాన్ని ప్రజలు ఇచ్చారని ఉద్ఘాటించారు కొనకళ్ల నారాయణ. వైసీపీ నేతలు ఓడిపోయిన అవమానంతో, అసూయతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రప్పా.. రప్పా.. చీకట్లో కన్నుకొడితే పని అయిపోవాలని.. తలలు లేచిపోవాలని మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతమని ప్రశ్నించారు. మాజీ మంత్రిగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న పేర్ని నాని ప్రజాస్వామ్యాన్ని రక్షించే విధంగా మాట్లాడాలని.. కానీ, హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడటం దారుణమని అన్నారు కొనకళ్ల నారాయణ. ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోందని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో హింసను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించరని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ.. ఏపీని అవినీతిమయంగా, అరాచకంగా మార్చారని ధ్వజమెత్తారు. గతంలో టీడీపీ నాయకులపై, కార్యకర్తలపై వైసీపీ నేతలు దాడులు చేసి, హత్యలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అది వైసీపీ సంస్కృతిని అందుకనే ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పారని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

## రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని తెలిపారు. ఏఐ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేలా చేస్తున్నామని అన్నారు. యాక్సిడెంట్‌లు చేస్తే లైసెన్స్‌లు వెంటనే రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్, స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకువచ్చామని నొక్కిచెప్పారు. డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లు వస్తున్నాయనిఅక్కడ ట్రైనింగ్ తీసుకున్న తర్వాతనే లైసెన్స్‌లు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

### రిజర్వేషన్ల విషయంలో పొన్నం ప్రభాకర్ కొట్లాడారు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ జిల్లాలో రూ.8 కోట్లతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇది తెలంగాణలోనే రెండవ సెంటర్ అని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్‌లో కొట్లాడారని గుర్తుచేశారు. నిజాం కాలంలో మొదటి డిపో నార్కెట్‌పల్లి అని ఇప్పుడు 60 బస్సులు ఉన్నాయని.. ఇంకో 20 బస్సులు కావాలని సూచించారు. నల్లగొండ డిపోను నూతనంగా నిర్మించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు స్పందన

విమానం టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలోనే ఇంధన నియంత్రణ స్విచ్‌లు ఆగిపోయినట్లు నివేదికలో పేర్కొంది. పైలట్ల మధ్య సంభాషణ నివేదికలో నిక్షిప్తమైంది: ఒక పైలట్: 'నువ్వే స్విచ్ ఆపేశావా?' మరొక పైలట్: 'లేదు, నేను ఆపలేదు.' అనంతరం పైలట్లు ' కాల్ ఇచ్చారు. సాంకేతిక అంశాలు గమనించాలి ఈ ఘటనలో అనేక సాంకేతిక అంశాలు ఉన్నాయని, అవన్నీ పరిశీలించాల్సిన అవసరం ఉందని రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. తుది నివేదిక అనంతరం మాత్రమే పూర్తిస్థాయిలో స్పందన ఇవ్వడం సమంజసం అవుతుందని వివరించారు . ఎర్రన్ నాయుడు ఏ కులం? యర్రన్ నాయుడు 1957 ఫిబ్రవరి 23న ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోని మారుమూల గ్రామమైన నిమ్మాడలో వెలమ కుటుంబంలో జన్మించారు.

## సీఎం రేవంత్ రాష్ట్రంలో ఉండేది తక్కువ.. ఢిల్లీలో ఎక్కువ: కవిత ఫైర్

ఇచ్చిన గృహలక్ష్మి పథకాన్ని వెంటనే ప్రారంభించాలంటూ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉండేది తక్కువని.. ఢిల్లీలోనే ఎక్కువగా ఉంటారని వ్యాఖ్యలు చేశారు. చదువుకునే విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే ఆడపిల్ల పెళ్ళికి లక్ష నగదుతో పాటు తులం బంగారం అన్నారని.. ఈ 18 నెలల్లో ఎక్కడైనా ఇచ్చారా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ జపం చేయడం తప్ప పాలన తెలీదంటూ విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలల్లో మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఉన్నారని అని ఆరోపించారు. సీఎం సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్‌లో అంబులెన్సులలో కనీసం డీజిల్ పోసే పరిస్థితి లేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే రెండు లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు. రేషన్ షాప్‌ల్లో ఇస్తున్న సన్న బియ్యంలో 50 శాతం దొడ్డు బియ్యమే అని నిరూపిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. ఫ్రీ బస్సు పేరున గ్రామాలకు బస్సులు తగ్గించారని ఫైర్ అయ్యారు. ఈ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వం కాదని.. వెంటపడి పని చేయించుకోవాలని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు.

## దుఃఖం అనుభవించు.. జీవితం అర్థమవుతుంది!

'గమ్యం దిశగా నేను ఒంటరిగానే ప్రయాణాన్ని ప్రారంభించాను / కానీ మనుషులు రాస్తాలో కలిసి రావడం మొదలు పెట్టారు / క్రమంగా అది ఓ ఊరేగింపయింది'. ఇది మజ్రూహ్ సుల్తానపురి ప్రఖ్యాత కవితలో ఒక భాగం.. ఈ రోజు మళ్లీ జీవించాలనిపిస్తోంది/ బంధాల భయాల ఊసులు విరిచి / స్వేచ్ఛ లేని గదులనుండి వెలుగు వైపు పరుగులు/ ఓ కొత్త ఊపిరి లాంటి ఉత్సాహం/ ఓ కొత్త గమ్యం లాంటి పిలుపు/ ఇప్పుడే నిజమైన జీవితం మొదలైనట్లు ఉంది... ఇది ఆయన 'గైడ్' సినిమా కోసం రాసిన ఒక పాట. నీవు లేని ఈ జీవితంలో నాకేమీ బాధ లేదు/ నీ జ్ఞాపకాలే నా ప్రాణ నాడి/ నీవు లేని జీవితం ఓ శూన్యపు గాథ అయినా/ నీ ప్రేమ ఒక నిరంతర ప్రవాహంగా/ నన్ను నడిపిస్తోంది/ నీ తోడు లేకపోయినా/ నీ తలపులే నన్ను నిలిపాయి.. ఇది ఆంధీ సినిమాలోని పాట. ఇట్లా ఇటు కవిత్వంలోనూ అటు హిందీ సినిమా పాటల్లోనూ తనదైన స్వరంతో రచనలు చేసిన వాడాయన.

### ప్రజలకు చేరువైన కవిత్వం

మజ్రూహ్ సుల్తానపురి కవిత్వం మొత్తం ప్రేమ, తిరుగుబాటు, మార్మికతలతో నిండి ఉన్న గొప్ప అనుభవం. ఆయన రచనల్లో జీవితం ఉంది, భావోద్వేగాల గాథలున్నాయి. బాలీవుడ్ పాటల ప్రపంచంలో ఆయన అనేక గొప్ప పాటలు రాసి చిరస్మరణీయంగా నిలబడ్డప్పటికీ మజ్రూహ్ అసలు కవితా శక్తి అర్థవంతమైన, ప్రజలకు చేరువైన ఆయన కవిత్వంలో ఉంది. మజ్రూహ్ కవితా శైలిలో అత్యంత ముఖ్యమైన లక్షణం ఆయన ఉపయోగించిన అతి సాధారణ పదాలు వాటిలోని లోతైన భావాలు.. ఆయన రాసిన "చలో ఏక్ బార్ ఫిర్ సే అజ్నబీ బన్ జాయే హమ్ దోనో" వంటి పంక్తులు ప్రేమలో ఏర్పడే మౌనాన్ని, విరహాన్ని సున్నితంగా వ్యక్తపరుస్తాయి.

### జనం నిత్యం శ్వాసించే ప్రకంపన

మొత్తంగా మజ్రూహ్ జీవితం మాటల ప్రవాహం అదొక పద ప్రయాణం. ఒంటరిగా మొదలై, లక్షల మందితో సాగిన ఈ కవితా పయనం శాశ్వతంగా కొనసాగుతుంది ఆయన కవిత్వం సామాన్యుడు నిత్యం శ్వాసించేది, ఎప్పటికీ చిర స్థాయిగా నిలిచేది. ఆనాడే ప్రోగ్రెసివ్ రైటర్స్ ఉద్యమంతో ప్రభావితుడైన మజ్రూహ్ తన కవిత్వాన్ని సామాజిక మార్పును ఆశిస్తూ రాశారు. "హమ్ తో ఆవాజ్ హైం, దీవార్ సే చున్ జాతే హైం" వంటి వాక్యాలు నిరంకుశత్వాన్ని ఎదుర్కొన్న ధైర్యాన్ని సూచిస్తాయి. ఘజల్స్, కవితలు, పాటల్లాంటి అన్ని కవితా రూపాల్లో మజ్రూహ్ తన భావాలను వ్యక్తపరిచారు. "రాత్ భర్ కా హై మెహ్మాన్ అంధేరా' లాంటి మాటలు మనసుకు హత్తుకుంటాయి. ఆయన సాహిత్యం నిండా ప్రేమ విరహం తిరుగుబాటు ఒంటరితనం, ఆశా దృక్పథం, మానవత్వం తొణికిసలాడతాయి. మజ్రూహ్ కేవలం ఒక కవి కాదు ఒక ప్రకంపన. చిన్న పట్టణ దారుల నుంచి ముంబై స్టూడియోల వైభవోపేతమైన ప్రపంచానికి ఆయన ప్రయాణం సాగింది. భావోద్రేకంతో, నిర్భీతితో కూడిన ఆయన భాష ఒక అపారమైన ప్రేమతో నిండింది.

### గాయపడ్డ వారికి సాంత్వన

మజ్రూహ్ సుల్తాన్‌పురి అనే పేరుతో చిరస్మరణీయంగా నిలిచిన ఆయన, అసలు పేరు అస్రార్ ఉల్ హసన్ ఖాన్, ఆయన సుల్తాన్‌పూరి, ఉత్తరప్రదేశ్‌లో 1919 అక్టోబర్ 1న పుట్టారు. మజ్రూహ్ యువకుడిగా మదర్సాలో అరబీ, ఫార్సీ చదువుకున్నాడు. కానీ చిత్రంగా గజల్లు ఆయన రక్తంలో ప్రవహించాయి.

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

మొదటి పేజి తరువాయి



సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా 'వికసిత్ భారత్' సాధ్యం కాదు

మొదటి పేజి తరువాయి



అనుసరిస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ రెండు పార్టీలు కేరళను 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (పీఎఫ్?ఐ) లాంటి దేశ వ్యతిరేక శక్తులకు సురక్షితమైన స్వర్గధామంగా మార్చాయని ఆరోపించారు.

### బీజేపీతోనే అభివృద్ధి

పుత్తారికండం మైదానంలో జరిగిన వార్డు స్థాయి నాయకుల సమావేశంలో, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో బీజేపీ పెద్ద సమావేశాన్ని నిర్వహించింది. అందులో పాల్గొన్న అమిత్? షా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, "బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ మాత్రమే కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకురాగలదు. ఎల్?డీఎఫ్?, యూడీఎఫ్? వల్ల ఇది సాధ్యంకాదు. బలమైన దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి లేకుండా 'వికసిత్ భారత్' సాకారం కాదు. వికసిత్ భారత్?కు మార్గం 'వికసిత్ కేరళం' ద్వారానే ఉంటుంది. ?కనుక ఇప్పటి నుంచి బీజేపీ ప్రాథమిక లక్ష్యం 'వికసిత్ కేరళం' అవుతుంది" అని అన్నారు.

### సీఎం కుర్చీ కంటే అభివృద్ధికే ప్రాధాన్యత

'వికసిత్ కేరళం మిషన్' లోగోను ఆవిష్కరించిన అమిత్? షా, ముఖ్యమంత్రి పీఠం కంటే కేరళ రాష్ట్ర అభివృద్ధే (వికసిత్ కేరళం) తమ ధ్యేయమని అన్నారు.

### 'పీఎఫ్?ఐ'పై నిషేధం!

2022లో కేంద్ర ప్రభుత్వం 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (పీఎఫ్?ఐ)తోపాటు, దాని అనుబంధ సంస్థలను చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించింది. అయితే పీఎఫ్?ఐపై కేరళ ప్రభుత్వం నిషేధం విధించలేదు. దీనిపై కూడా అమిత్? షా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పీఎఫ్?ఐ సంస్థపై నిషేధం విధించే అన్ని అధికారాలు కేరళ ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, ఎందుకు అలా చేయడం లేదని' ప్రశ్నించారు. కానీ మోదీ సర్కార్? దేశ వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపిందని, అందులో భాగంగా వివిధ ప్రాంతాలకు వ్యాపించిన పీఎఫ్?ఐపై నిషేధం విధించి, దాని అగ్ర నాయకులను అరెస్ట్ చేయించిందని అమిత్ షా పేర్కొన్నారు.

### కేడర్ కంటే అభివృద్ధికే ప్రాధాన్యం!

"బీజేపీ, సీపీఎం రెండూ కేడర్ ఆధారిత పార్టీలు. అయితే ఈ రెండు పార్టీల మధ్య ప్రధానమైన వ్యత్యాసం ఉంది. బీజేపీ కేడర్ కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తుంది. కానీ సీపీఎం రాష్ట్ర అభివృద్ధి కంటే కార్యకర్తల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తుంది" అని అమిత్ షా అన్నారు. అసోం, త్రిపురల్లో బలమైన పార్టీలు ఉన్నప్పటికీ, అక్కడ బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందని, అలాగే తమిళనాడులో కూడా తమ పార్టీ అధికారంలోకి వస్తుందని అమిత్ షా అన్నారు. ఇక 2026 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా బీజేపీ బరిలోకి దిగుతుందని ఆయన ప్రకటించారు. కేరళలో ఈ ఏడాది చివర్లలో స్థానిక సంస్థల ఎన్నికలు, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే అమిత్ షా కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని, మొరార్జీ భవన్?ను ప్రారంభించారు.

## పరవళ్లు తొక్కుతున్న గోదావరి

మొదటి పేజి తరువాయి



ఆదివారం ఉదయానికి తొమ్మిది నుంచి పది లక్షల క్యూసెక్కుల వరకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 175 గేట్ల నుంచి వచ్చిననీరు వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. కోనసీమ లంక గ్రామాల ప్రజలు పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. గౌతమి గోదావరికి వరద ప్రవాహం పెరగడంతో ముక్తేశ్వరం కోటిపల్లి మధ్య మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. బంటు ప్రయాణాన్ని శుక్రవారం నిలిపివేశారు. వశిష్ట, వైనతేయ, గౌతమి నదీపాయల తీరం వెంబడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనసీమ జిల్లా యంత్రాంగం హెచ్చరించింది.

### గోదావరికి వరద పోటు - ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

పి. గన్నవరం మండలం గంటి పెద్దపూడి వద్ద గోదావరి మధ్యలో ఉన్న ఊడిమూడిలంక, అరిగెలవారి పేట, బూర్గులంక, జి.పెదపూడిలంక గ్రామాల ప్రజలు పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. గౌతమి గోదావరి వరద ప్రవాహం పెరగడంతో ముక్తేశ్వరం కోటిపల్లి మధ్య మట్టి రహదారి కొట్టుకుపోవడంతో బంటు ప్రయాణం శుక్రవారం నిలిపివేశారు. అమలాపురం - ముక్తేశ్వరం వైపు నుంచి కోటిపల్లి ద్రాక్షారామం వైపు గోదావరిలో పంటు పై రాకపోకలు అధికారులు నిలిపి వేశారు. గోదావరిలో వరద పెరుగుతుండటంతో వశిష్ట, వైనతేయ, గౌతమి నదీపాయల తీరం వెంబడి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యంత్రాంగం హెచ్చరిస్తోంది. వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం - 3 గేట్లు ఎత్తి నీటి విడుదల

మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. శనివారం ఉదయానికి నీటిమట్టం 40.5 అడుగులకు చేరింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు శబరి నది ఉద్ధృతి వల్ల గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. రెండు రోజుల క్రితం 23 అడుగులు ఉన్న గోదావరి ప్రవాహం నేడు 40.5 అడుగులకు చేరింది. దీంతో స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు వరదనీటిలో మునిగిపోయాయి. దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద వరద ఉద్ధృతి కొనసాగుతోంది. సీత వాగు వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ వారి విగ్రహం వరద నీటిలో మునిగిపోయింది. గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు.

## ఫిగర్ స్కేటింగ్‌లో మెరుస్తున్న తార



ఫిగర్ స్కేటింగ్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం కోసం అమెరికా పౌరసత్వాన్ని వదులుకుంది భారత సంతతికి చెందిన తారా ప్రసాద్. జాతీయ పోటీల్లో విజేతగా నిలుస్తూ 2026 వింటర్ ఒలింపిక్స్ మీద గురి పెట్టిన 25 ఏళ్ల తార ప్రస్థానం ఇది. ఏడేళ్ల వయసులో మొదటిసారిగా ఐస్ రింక్ మీద అడుగుపెట్టింది తార. ఆ తర్వాత పదేళ్ల వరకూ ఆ క్రీడను ఒక ఆహ్లాదకరమైన కాలక్షేపంగానే పరిగణించింది. కానీ ప్రపంచంలోని అతి పెద్ద క్రీడా వేదిక మీద భారత్‌కు ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదుగుతానని ఊహించలేదు. అమెరికా అయోవాలో పుట్టిన తార 2019లో భారత్‌కు తిరిగొచ్చింది. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో విజేతగా నిలిచింది. 'ఇప్పుడు ఈ క్రీడ పట్ల మక్కువ బాగా పెరిగింది. అయితే చిన్నప్పటిలాగే రింక్‌లోకి అడుగుపెట్టి స్కేటింగ్ చేయడంలో ఉండే ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తూనే ఉన్నాను. కానీ ఈ క్రీడ ద్వారా రాబోయే ఒలింపిక్స్‌లో స్వదేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలనే పట్టుదల నాలో పెరిగింది. అందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నాను' అంటూ ఒక సందర్భంలో వివరించింది.

### అథ్లెట్ల కుటుంబం

తారది తమిళనాడుకు చెందిన అథ్లెట్ల కుటుంబం. ఆమె తల్లి కవిత రామస్వామి కూడా ఏడేళ్ల వయసులోనే అథ్లెటిక్స్‌లోకి అడుగు పెట్టారు. కవిత తండ్రి, తార తాతయ్య, 87 ఏళ్ల వి.రామస్వామి ఇప్పటికీ మాస్టర్స్ అథ్లెటిక్స్‌ల్లో పాల్గొంటున్నారు. కవిత కూడా ఇప్పటికీ పరుగు పందేల్లో పాల్గొంటూ ఉంటారు. 'స్కేటింగ్ అంటే రింక్ దగ్గరకు వెళ్లడమే కాదు. ఆ క్రీడకుపోషకాహారం, శరీర దారుఢ్యం, మర్దన చికిత్సల్లాంటివి అవసరం. స్కేటింగ్ పలు రకాల క్రీడల సమాహారం లాంటిది' అంటున్నారు తార తల్లి కవిత. ఈమె గతంలో 1990 బీజింగ్ ఏసియన్ గేమ్స్ క్యాంప్‌లో పరుగుల రాణి పి.టి.ఉషతో కలిసి శిక్షణ పొందారు. తార గురించి ప్రస్తావిస్తూ, 'తార, ఏదైనా చేయాలని నిర్ణయించుకుంటే ఆ పని అయ్యేదాకా వదిలిపెట్టదు. ఆమె మెదడు చురుగ్గా పని చేస్తుంది. ఆ వేగాన్ని అందుకుని, ఆమె మనసును అర్థం చేసుకోవడం చాలాకష్టం' అంటూ వివరించారు.

### విమర్శకుల నోళ్లు మూయించి...

భారత దేశానికి తిరిగొచ్చిన ప్రారంభంలో ఆమెకెలాంటి క్రీడా లక్ష్యాలూ లేవు. అప్పటివరకూ సరదా కోసమే స్కేటింగ్ చేసేది. కానీ అస్వస్థతతో దీర్ఘకాలం పాటు క్రీడకు దూరమైన తర్వాత, ఫిగర్ స్కేటింగ్ పట్ల ఆమెకు మక్కువ పెరిగింది. అప్పటికే భారత పౌరసత్వం పొందడంతో, రాబోయే ఒలింపిక్స్‌లో స్వదేశానికి ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకుంది. కానీ పౌరసత్వం పొంది, క్రీడాపరమైన విజయాలు సాధించడం మొదలుపెట్టిన తర్వాత, సామాజిక మాధ్యమాల్లో ప్రశంసలతో పాటు విమర్శలను కూడా ఎదుర్కోవలసి వచ్చింది. 'ఆసియ గేమ్స్‌తో పాటు నాలుగు ఖండాల పోటీల్లో పాల్గొన్న తర్వాత, ఆన్‌లైన్‌లో నా మీద నిందలు మొదలయ్యాయి. అయితే అవన్నీ వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగిస్తాయని నేను అనుకోవడం లేదు. వింటర్ స్పోర్ట్స్ పట్ల అందరి ఆసక్తినీ పెంచడానికి అవే విమర్శలు సహాయపడతాయని ఆశిస్తున్నాను. ఆన్‌లైన్‌లో నన్నెంతో మంది అవమానిస్తూ ఉంటారు. చంపుతామని బెదిరిస్తూ ఉంటారు. అయినా నేను బెదరను' అంటున్న తార 'సవాళ్లు ఉంటాయని తెలిసీ నేనీ దారిని ఎంచుకున్నాను. కాబట్టి చేతులెత్తేసే ప్రసక్తే లేదు' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో విమర్శకుల నోళ్లు మూయించింది.

### అదే లక్ష్యం...

ఫిగర్ స్కేటింగ్‌లో కొరియోగ్రఫీ, కాస్ట్యూమ్స్ కీలకమనీ, అవి రెండూ మ్యూజిక్ థీమ్‌తో సరితూగేలా చూసుకుంటూ ఉంటాననీ అంటున్న తార, గతంలో పద్మావతి సినిమా సౌండ్ ట్రాక్‌తో పాటు, ఎ.ఆర్.రెహమాన్ అథీరా పాటలకు ప్రదర్శనలిచ్చింది. 2022, 2023, 2025 జాతీయ ఛాంపియన్‌షిప్ విజేత అయిన తార, గత ఏడాది స్లొవేనియాలోని అంతర్జాతీయ టోర్నమెంట్స్‌లో రెండు రజత పతకాలు గెలుచుకుంది. వచ్చే ఏడాది వింటర్ ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా కృషి చేస్తోంది. ఈ పోటీలకు అర్హత సాధించే ఈవెంట్ ఈ సెప్టెంబరులో బీజింగ్‌లో జరగబోతోంది. అయితే అర్హత సాధించినా, సాధించకపోయినా, స్కేటింగ్ మాత్రం కచ్చితంగా కొనసాగిస్తాననీ, వ్యక్తిగత లక్ష్యాలు, అన్వేషించవలసినవి కూడా ఎన్నో ఉన్నాయనీ అంటోంది. ఒకవేళ తార వింటర్ ఒలింపిక్స్‌కు అర్హత పొందితే, ఈ పోటీల్లో పాల్గొనే అర్హత సాధించిన మొట్టమొదటి భారతీయ ఫిగర్ స్కేటర్‌గా గుర్తింపు పొందగలుగుతుంది.

### భిన్నాభిరుచులు...

యూనివర్శిటీ ఆఫ్ కొలరాడోలో కంప్యూటర్ సైన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విద్యార్థి అయిన తార, తన అభిరుచిని ఫిగర్ స్కేటింగ్‌కే పరిమితం చేయలేదు. ప్రపంచాన్ని చుట్టిరావడం, సొంత వ్యాపారాన్ని కలిగి ఉండడం, డైమండ్ ఫేస్ ఆఫ్ లాంగ్స్ పీక్‌ను అధిరోహించడం, భారత దేశంలో ఫిగర్ స్కేటింగ్ అభివృద్ధికి సహాయపడడాన్ని తన లక్ష్యాలుగా ప్రకటించుకుంటోంది. స్కేటింగ్ తర్వాత తానెక్కువగా ఇష్టపడేది పర్వతారోహణ అనీ, అప్పుడప్పుడూ హైకింగ్‌కు కూడా వెళ్తూ ఉంటాననీ అంటోంది. అలాగే తార స్కేటింగ్ కోసం తన దుస్తులను తానే డిజైన్ చేసుకుని, కుట్టుకుంటూ ఉంటుంది.

# సంపాదకీయం

## ప్రైవేట్ సంస్థలకే నిర్మాణ బాధ్యతలు

భారత్‌ఇంగ్లాండ్ మధ్య క్రికెట్ మ్యాచ్‌లు ఆసక్తితో చూస్తుండగా ప్రముఖ సిమెంట్ కంపెనీ వాణిజ్య ప్రకటన ట్యాగ్‌లైన్ ఒకటి నన్ను విశేషంగా ఆకర్షించింది. అదిలా ఉంది: ‘’. ఇది నూటికి నూరుపాళ్ల సత్యం. అవును, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ విస్తరణ మధ్య బలమైన సానుకూల సంబంధముంటుంది. రోడ్లు, వంతెనలు, రైల్వేలు, విమానాశ్రయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాలు మొదలైన వాటికి భవనాలు నిర్మించాలి. ఈ సామాజిక, సామూహిక సదుపాయాలను సమృద్ధిగా నిర్మించుకున్నప్పుడే ఆర్థిక వ్యవస్థ విస్తరణ సాధ్యమవుతుంది. ఈ మౌలిక సదుపాయాలను మనం సత్వరమే అభివృద్ధిపరచుకోవాలి. అయితే వాటిని ఎలా నిర్మించుకోవాలో మనం తెలుసుకుని తీరాలి. జవహర్‌లాల్ నెహ్రూ ఒక గొప్ప నిర్మాత. ఆయనను ద్వేషించేవారు చేస్తున్న విమర్శలు నయా పైసా విలువలేనివి. 1947లో మన దేశ జనాభా 34 కోట్లు. అక్షరాస్యత రేటు కేవలం 12 శాతం. తన 17 ఏళ్ల ప్రధానమంత్రిత్వ కాలంలో నెహ్రూ ఎన్నో పాఠశాలలు, కళాశాలలు నిర్మించారు. ఐఐటీలు, ఐఐఎమ్‌లు, ఉక్కు కర్మాగారాలు, ఐఓసీ, ఓఎన్‌జీసీ, ఎన్‌ఎల్‌సీ, హెచ్‌ఏఎల్, బీహెచ్‌ఈఎల్, ఇస్రో, భాక్రానంగల్, హీరాకుడ్, దామోదర్ వ్యాలీ, ఇంకా ఎన్నో సమున్నత సంస్థలు, బహుళార్థ సాధక ప్రాజెక్టులు, పారిశ్రామిక సంస్థలకు ఆయనే అంకురార్పణ చేశారు, నిర్మించి అభివృద్ధిపరిచారు. ఇదంతా జరిగింది స్వాతంత్ర్య తొలి సంవత్సరాలలోను, అదీనూ విద్యా వ్యాప్తి చాలా తక్కువగా ఉన్న, సాంకేతికతలు అందుబాటులో లేని, మానవ వనరులకు నైపుణ్యాలు కొరవడిన కాలంలో అన్న వాస్తవాన్ని విస్మరించకపోతే నెహ్రూ నిర్మాణ సామర్థ్యం ఎంత మహోన్నతమైనదో అర్థమవుతుంది. నెహ్రూ నిర్మించినవి ఈ నాటికీ ఉన్నాయి, జాతి పురోగతికి అద్వితీయంగా దోహదం చేస్తున్నాయి. నెహ్రూ భారత్‌కు ఆర్థిక వనరులు తక్కువగా ఉండవచ్చునేమో కానీ, చిత్తశుద్ధి, అంకిత స్వభావం, ప్రతిభాపాటవాలు ఉన్న మానవవనరులు సమృద్ధిగా ఉన్నాయి. క్రీస్తుశకం రెండవ శతాబ్దిలో చోళ చక్రవర్తి కావేరీ నదిపై గొప్ప ఆనకట్ట నిర్మించాడు. ప్రపంచంలో అత్యంత పురాతన ఆనకట్టలలో అదొకటి. నేటికీ ఉపయోగంలో ఉన్నది. వేలాది ఎకరాలకు సాగునీటి సదుపాయాన్ని కల్పిస్తున్నది. అంతకంటే ముఖ్యంగా వరదల నియంత్రణకు ఇతోధికంగా తోడ్పడుతోంది. భారత్ నేటికీ ప్రతి రోజూ ఈ మహా నిర్మాణ కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఉన్నది. అయితే ప్రైవేట్ రంగంలో నిర్మాణాల, ప్రభుత్వ రంగంలో నిర్మాణాల నాణ్యత, మన్నిక మధ్య ఎంత వ్యత్యాసమున్నదో ప్రతి పౌరుడికీ బాగా తెలుసు. ఈ రెండు విధాల నిర్మాణ కార్యకలాపాలలోనూ కాంట్రాక్టర్లు పాల్గొంటున్నారు. అయితే వారు ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు వేర్వేరుగా ఉంటున్నాయి. నిర్మాణ ప్రక్రియలూ భిన్నమైనవి. ప్రజల ధనంతో ప్రభుత్వ రంగంలో జరుగుతున్న నిర్మాణ కార్యకలాపాల తీరుతెన్నులను పరిశీలిద్దాం. ప్రైవేట్ నిర్మాణ కార్యకలాపాల నాణ్యత ఎంపిక చేసుకున్న ఆర్కిటెక్ట్, నియమించుకున్న కాంట్రాక్టర్, నిధుల లభ్యతపై ఆధారపడి భిన్నంగా ఉంటుంది. ప్రభుత్వ నిర్మాణ కార్యకలాపాలు, మరీ ముఖ్యంగా జాతీయ ప్రాధాన్యమున్న ప్రాజెక్టులకు భూమి, నిధుల పరంగా అవరోధాలు ఉండవు. అయితే మనం చూస్తున్నదేమిటి? హైవేలు, కొత్త రోడ్లు నిర్మాణమయి అవగానే కుంగిపోతున్నాయి. మురుగునీటిని తీసుకువెళ్లే కాలవలు లేదా గొట్టాలు పగిలిపోయి రోడ్లపై మురుగునీరు వెల్లువెత్తుతోంది. దేశ రాజధానిలోని అశోకా రోడ్డులో గత 18 నెలల్లో మురుగునీటి గొట్టాలు పగిలిపోవడం, రోడ్డు కుంగిపోవడం మూడుసార్లు సంభవించింది. రోడ్లు గుంతలమయమైపోతున్నాయి. ఆ బాటల్లో ప్రయాణిస్తున్న వాహనాలు ఆ గుంతల్లో పడిపోతున్నాయి. గ్వాలియర్‌లో రూ. 18 కోట్ల వ్యయంతో నిర్మాణమైన ఒక రోడ్డు 15 రోజులలోనే కుంగిపోయింది. గుజరాత్‌లోని మోర్బిలో మరమ్మతు నిర్వహించి వాహనాల రాకపోకలకు పునఃప్రారంభించిన ఒక వంతెన నాలుగు రోజులలోనే కూలిపోవడంతో 141 మంది మరణించారు. సరైన అర్హతలులేని కంపెనీకి ఆ వంతెన మరమ్మతు, పునరుద్ధరణ పనులను అప్పగించినట్టు విచారణలో వెల్లడయింది. సదరు కాంట్రాక్టర్ నాసిరకం సామగ్రిని ఉపయోగించడం వల్లే వంతెన కూలిపోవడం జరిగింది. బిహార్‌లో వంతెనలు నిర్మాణంలో ఉన్నప్పుడో లేదా నిర్మాణమైన వెంటనే కూలిపోతేనో ఆశ్చర్యపోయేవాళ్లు ఎవరూ ఉండరు సుమా! ఒక వంతెన అయితే నిర్మాణంలో ఉండగానే మూడుసార్లు కూలిపోయింది! ఎంత సమయం, మరెంత ధనం వృథా! ఇందుకు పలు కారణాలు ఉన్నాయి. మొట్టమొదటి కారణం జవాబుదారీతనం పూర్తిగా లోపించడమే. ఒక వినాశనకర ప్రాజెక్టుకు పలువురు అధికారులు బాధ్యులయితే అంతిమంగా ఆ నష్టానికి ఏ ఒక్కరూ జవాబుదారీ కాదు అన్న రీతిలో పరిస్థితులు ఉన్నాయి. ఈ కారణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతారహితంగా వ్యవహరించడం సాధారణమైపోయింది. రాజకీయ అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది? అపరిమిత ఆర్థిక లబ్ధిని సమకూర్చే మంత్రిత్వశాఖల విషయమై మంత్రుల మధ్య తీవ్ర పోటీ ఉంటోంది. చాలా రాష్ట్రాలలో ‘రేట్ కార్డ్’ ఉన్నది. ప్రాజెక్టులను అధ్వానంగా అమలుపరచడంలో కొన్ని విభాగాలు/ఏజెన్సీలు అప్రతిష్ఠను మూటకట్టుకుంటున్నాయి. ఈ విషయంలో పీడబ్ల్యూడీలు అగ్రగామిగా ఉన్నాయి. తక్కువ వ్యయ గృహ నిర్మాణాలు చేసే (ఇవి నిజానికి కాంక్రీట్ మురికివాడలు) డీడీఏ మొదలైన వాటి తీరుతెన్నులు కూడా ప్రశస్తంగా ఉండడం లేదు. హైవేస్, రైల్వేస్ పని తీరుకూడా ఇదే రీతిలో అధ్వానంగా ఉంటోంది. ప్రభుత్వ రంగంలో నిర్మాణ కార్యకలాపాలు సమర్థంగా, ప్రజోపయోగకరంగా లేకపోవడమనేది ఒక క్లిష్ట సమస్య. అపరిష్కృతంగా కొనసాగుతున్న ఒక చిక్కుముడి. సాహసోపేతంగా అసాధారణ చర్యలు

# ఘోరం... ఇది దారుణం!





‘గర్భ’ గుడిలో జీవం పోసుకోవటంతో మొదలై కడదాకా అడుగడుగునా వివక్ష ఎదుర్కొంటున్న ఆడపిల్లకు మృత్యువు తరచు తారసపడుతుంటుంది. అది పుట్టినిల్లా, మెట్టినిల్లా, నడివీధా, జనసమ్మర్ధం లేని ప్రాంతమా అనే తారతమ్యం లేదు. హంతకులు ఏ రూపంలో వుంటారో, ఎక్కడ కాపుగాస్తారో తెలియదు. తండ్రా, సోదరుడా, కట్టుకున్నవాడా, అపరిచితుడా అనే తేడా కూడా లేదు. ఉసురు తీసేవాడు ఎవడైనా కావొచ్చు. కారణం ఏదైనా ఉండొచ్చు. హరియాణాలోని గురుగ్రామ్‌లో కన్నతండ్రే కాలయముడై నిష్కారణంగా తన కంటిపాపను చిదిమేసిన ఈ ఉదంతం దిగ్భ్రాంతికరమైనది. %తండ్రి దీపక్ యాదవ్ తుపాకి గుళ్లకు బలైపోయిన టెన్నిస్ క్రీడాకారిణి రాధికా యాదవ్ చేసిన ‘నేరం’ ఏమీ లేదు. చిన్న వయసులోనే ఆ క్రీడలో రాణించి, ప్రతిభా పాటవాలు సొంతం చేసుకుని, అంచెలంచెలుగా ఎదగటమే ఆమె నేరం. కేవలం ఇరవై అయిదేళ్లకే రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ సర్క్యూట్‌లో ఆమె ర్యాంకు 113. ఆ విధంగా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణిగా కూడా నిరూపించుకుంది. సొంతంగా టెన్నిస్ అకాడెమీ నెలకొల్పింది. తన వంటి బాలికలకు శిక్షణనిస్తున్నది. వారు ఎదగటానికి ఆసరాగా నిలు స్తున్నది. అటువంటి రాధిక, కన్నతండ్రికి కంట్లో నలుసుగా మారిందంటే నమ్మగలమా? ఆమెను కాల్చిచంపటం తప్ప మరో దారిలేదని విశ్వసించాడంటే ఊహించగలమా? యువతరంలో చాలా మందికి ఆ వయసుకల్లా ఏం ఎంచుకోవాలో, ఎటుపోవాలో తెలియని అయోమయం ఆవరిస్తుంది. సంకోచం వెనక్కు లాగుతుంది. కింకర్తవ్య విమూఢత కాటేస్తుంది. ఆశించిన ఉద్యోగం అందక, ఇష్టంలేని కొలువుతో సరిపడక నిస్పృహలో కూరుకుపోతారు. కానీ రాధిక అలా కాదు. టెన్నిస్ రంగంలో ఎదిగి ఒక సానియా మీర్జాలా, ఒక సెరెనా విలియమ్స్‌లా మెరిసిపోవాలనుకుంది. ఇప్ప టికే రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి ఎన్నో అవార్డులూ, రివార్డులూ సాధించింది. జాతీయ స్థాయి టెన్ని స్‌లో సైతం స్థానం సంపాదించుకోవాలని తపన పడుతోంది. కన్నవారికే కాదు... దేశానికే పేరు ప్రఖ్యాతులు తీసుకురాగలదన్న భరోసానిచ్చింది. ఇవన్నీ ఆమె తండ్రి దృష్టిలో నేరాలయ్యాయి. రాధికా యాదవ్ ఉదంతం మనందరం నమ్ముతున్న విలువల్ని ప్రశ్నార్థకం చేస్తోంది. చిన్ననాటి నుంచీ టెన్నిస్‌లో ఆమెను వెన్నుతట్టి ప్రోత్సహించినవాడే హఠాత్తుగా ఎలా హంతకుడయ్యాడు? మెచ్చిన నోటితోనే దుర్భాషలాడే స్థితికి అతగాడు చేరటం వెనకున్న పరిణామాలెలాంటివి? పోలీ సులకిచ్చిన వాంగ్మూలంలో అతను ప్రస్తావించిన అంశాలు వింటే ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్న మన సమాజం నిజస్వరూపం బట్టబయలవుతుంది. అంతా సవ్యంగా వుందని ఆత్మవంచనతో బతికేవారిని నిలదీస్తుంది. అందరూ దీపక్‌లాగే స్పందించక పోవచ్చుగానీ ఆడపిల్లల్ని కన్న తల్లిదండ్రుల్లో చాలామందికి కన్నకూతురు గురించి నలుగురూ నాలుగు రకాలుగా మాట్లాడటం, ఆమెను చిన్నచూపు చూడటం, వ్యక్తిత్వ హననానికి పాల్పడటం కనబడుతూనే వుంటుంది. ఇలాంటి దుర్మార్గ ధోరణులను ప్రతిఘటించాల్సిన దీపక్ యాదవ్ తానూ ఆ తానులో ముక్కయ్యాడు. వారు ప్రవచిస్తున్న విలువల పరిధిలో, పరిమితిలో వుండకుండా కుటుంబాన్ని రాధిక వీధిన పడేస్తున్నదని అపోహపడ్డాడు. టెన్నిస్ క్రీడ గురించీ, తానిస్తున్న శిక్షణలో పాటించే ప్రమాణాల గురించీ ఆమె చేసిన వీడియోపై వచ్చిన కామెంట్లు తట్టుకోలేక సోషల్ మీడియా ఖాతాను అప్పటికే తీయించేశాడు. అకాడెమీని సైతం మూసేయాలన్న సలహా కూడా పాటించాలని కోరుకున్నాడు. దాన్ని తిర స్కరించిందన్న ఉన్మాదంతో మానవత్వాన్ని మరిచాడు. కూతురి సంపాదనపై బతుకుతున్నావని ఛీత్కరించిన మృగాల్లో కనీసం ఒక్కరికి తన లైసెన్స్ రివాల్వర్‌ను గురిపెట్టివుంటే ఆ బాపతు నోళ్లు మూతబడేవి. స్వయంశక్తితో ఎదుగుతున్న కన్నకూతురి కోసం దృఢంగా నిలబడిన ఒక మంచి నాన్నగా నిలిచేవాడు. ఏమైంది ఇవాళ? యుక్తాయుక్త విచక్షణ కోల్పోయి హంతకుడిగా మిగిలాడు! ఆడపిల్లను పెంచటం, ఆమె అభీష్టానికి అనుగుణంగా ఎదగనివ్వటం, ఇష్టపడిన చదువు చది వించటం, కోరుకున్న వాడికిచ్చి పెళ్లిచేయటం వర్తమానంలో పెను సవాలుగా మారిందన్నది వాస్తవం. తల్లిదండ్రులు విద్యావంతులైనా, ఉన్నతోద్యోగాలు చేస్తున్నా, సమాజం పెట్టిన ప్రమాణా లను ఆడపిల్ల మీరితే ఎలా అన్న విచికిత్సలో పడుతున్నవారు చాలామందే తారసపడతారు. వారిలో అనేకులు చుట్టూవున్నవారి ఒత్తిళ్లకు లొంగి ఇంటి ఆడపిల్లను అదుపు చేయటానికి ప్రయ త్నించేవారే. ఆ క్రమంలో అనేకమంది పిల్లలు తమ ఇష్టాలను వదులుకుని బతుకులు వెళ్లదీస్తు న్నారు. అసలు బయటికెళ్లిన ఆడపిల్ల సురక్షితంగా ఇంటికొస్తుందో లేదో తెలియని ఆందోళనతో నిత్యం భయంభయంగా బతుకుతున్న తల్లిదండ్రులకు మేమున్నామంటూ భరోసానిచ్చే వ్యవస్థలు న్నాయా? సామాజిక కట్టుబాట్ల పేరుతో రూపొందుతున్న తప్పుడు విలువలు ఇళ్లల్లోకి చొరబడకుండా, వాటి దుష్ప్రభావాలు కుటుం బాలపై పడకుండా నివారించే సంస్కృతి ఆచూకీ ఏది? మన ప్రభుత్వాలు తీసుకుంటున్న కనీస చర్యలేమిటి? ఆడవాళ్లను కించపరిచే సినిమాలనూ, ఇతరేతర మాధ్యమాలనూ ఏ మేరకు కట్టడి చేయగలుగుతున్నాం? ఎటువంటి వివక్షకూ తావు లేకుండా దేశ పౌరులందరికీ సమాన అవకాశాలు లభించాలన్న మన రాజ్యాంగం సక్రమంగా అమలవు తున్నదా? ఇవన్నీ సరిగా లేనప్పుడు దీపక్‌లాంటివారు రూపొందుతారు. వారికి నారూ నీరూ పోస్తున్నవారు ఎప్పటికీ పదిలంగా వుంటారు. రాధికా యాదవ్ వంటి మణిపూసలు నిస్సహాయంగా నేల రాలుతారు.

# అప్పు చేసినా.. పప్పుకూడు దిక్కులేదు



‘కాపురం చేసే కళ కాలు తొకినప్పుడే తెలుస్తుంది’ అంటారు. రాష్ట్రంలో 18 నెలల కింద ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గురించి మొదటి మూడు నెలల్లోనే ప్రజలకు ఎరుకైంది. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి.. ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి.. రెండేండ్లు కావస్తున్నా గ్యారెంటీల అమలు ఊసెత్తడం లేదు. ప్రజల సంక్షేమం కోసం పావలా ఇచ్చింది లేదు.. పేదలకు పెట్టింది లేదు.. పనులు చేసిందీ లేదు. రాష్ట్రం మొత్తం మీద ఒకటంటే ఒక్క ఇటుకైనా పేర్చింది లేదు. కానీ, గడిచిన 18 నెలల్లో అక్షరాలా రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసింది రేవంత్ సర్కారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పులపై నోటికి వచ్చినట్టు మాట్లాడిన కాంగ్రెస్ నేతలు.. తాము అధికారంలోకి వస్తే అప్పులే చేయబోమన్నట్టుగా వ్యవహరించారు. కానీ, గద్దెనెక్కాక రెండేండ్లలోపే ఏకంగా రూ.2 లక్షల కోట్ల అప్పు చేయడం శోచనీయం. అప్పులు చేయడం.. గొప్పలు చెప్పుకోవడమే ఈ సర్కారు తీరుగా కనిపిస్తున్నది. ఈ అప్పులతో రాష్ట్ర ప్రజలకు అక్కరకొచ్చే ఒక్కటంటే ఒక్క మంచి పనైనా చేసిందా? రాష్ట్ర సంపదను పెంచేందుకు ఒక్క చర్య అయినా చేపట్టిందా? ‘ఇదిగో.. మేం ప్రజలకు ఇది చేశాం’ అని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో ఒక్కరైనా చెప్పగలరా? కాణీకి కొరగానివాడు మారాజును వెకిరించాడట.. అలా ఉంది కాంగ్రెస్ సర్కారు పాలన, హస్తం ఏలికల మాటలు. ఉమ్మడి పాలనలో తెలంగాణ ఎట్ల ఉండె.. కేసీఆర్ పదేండ్ల పాలనలో ఎట్లా మారిందో.. అనేది రాష్ట్రంలో పదేండ్ల పిల్లగాణ్ని అడిగినా చెబుతాడు. ముంజేతి కంకణానికి అద్దమెందుకు అన్నట్లుగా కేసీఆర్ తెలంగాణకు ఏం చేసిండో చెప్పడానికి ఎవరూ అకర్లేదు. ఏ ఊరికి.. ఏ పల్లెకు.. ఏ వీధికి అయినా పోయి.. ‘అవ్వా ఇది ఎవరు చేసిన్రు’ అంటే ఠకున ‘ఇంకెవరు బిడ్డా మన కేసీఆర్ చేసిండు’ అంటరు. ఏ పట్టణానికైనా పోయి ‘పెద్దయ్యా ఈ దవాఖాన ఎవరు కట్టించిన్రు’ అంటే.. ‘కేసీఆర్ కాకుంటే ఇంకెవరు కడతారు’ అనే బదులొస్తుంది. ‘ఈ మెడికల్ కాలేజీ ఎవరు తెచ్చిన్రు’ అని ఏ విద్యార్థినిని అడిగినా.. ‘కేసీఆర్ సార్ తెచ్చిండు’ అనే అంటది. ‘ఏం కాకా పొలానికి నీళ్లొస్తున్నయా.. గతంలో ఈ పొలం ఎట్లుండే.. ఇప్పుడిలా ఎట్లా అయింది’ అని అడిగితే మెరుస్తున్న కండ్లతో ‘ఇదంతా మన కేసీఆర్ చలవే. కేసీఆర్ వచ్చినంకనే మన బీళ్లకు నీళ్లొచ్చినయి’ అని అంటడు. ‘అవ్వా! నీళ్ల బిందె మోసుడు తప్పినట్లేనా.. ఇదంతా ఎవరు చేసిన్రు ఎరుకేనా’ అనే ప్రశ్న పూర్తికాకముందే ‘కేసీఆర్ అచ్చినాక ఊళ్లు మారినై బిడ్డా. మిషన్ భగీరథ మా భారం మోసింది. ఇంటింటికి నీళ్లు తెచ్చింది’ అంటూ సంతోషం నిండిన మోముతో చెప్తరు. అలా చెప్తున్నప్పుడు నా తెలంగాణ ఎంతగా మారిపోయిందో అనే సంతోషంతో మన మనసు నిండిపోతుంది. కేసీఆర్‌కు చేతనైనది మీకెందుకు చేతగావడం లేదు. ఒకడు తెలంగాణ స్వరూపాన్ని మార్చిండు. పల్లెలు, పట్టణాలు, నగరాలు, వీధులు, వాకిళ్లు.. ఏ దికున చూసినా ఆయన వేసిన బాటలే కనిపిస్తాయి. కేసీఆర్ అప్పులు చేశారనేది కాంగ్రెస్ ఆరోపణ. నిజమే, ఓ ఇంటి పెద్దగా కుటుంబాన్ని వృద్ధిలోకి తీసుకొచ్చేందుకు అప్పు చేసిండు. ఆ అప్పుతో ఏం చేసిండంటే.. ఇల్లు కట్టిన్రు.. పిల్లాణ్ణి చదివించిన్రు.. పిల్లకు పెండ్లి చేసిన్రు.. కుటుంబ పెద్దగా అందరి అవసరాలను తీర్చిన్రు. ఆయన చేసిన అప్పునకు ఒక సార్థకత ఉంది. మరి మీరు చేసిన అప్పంతా పప్పుకూడుకు తగలేస్తే ఎట్ల? ఈ ఇంటి పెద్ద బాధ్యత ఏమైనట్లు? కేసీఆర్ సర్కారు చేసిన అప్పులో పైసా కూడా దుర్వినియోగం కాలేదు. అప్పు తాలూకు ప్రగతి రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా చూడొచ్చు. డబుల్ బెడ్రూం ఇండ్లు, జిల్లాకో మెడికల్ కాలేజీ, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, గురుకుల పాఠశాలలు, పల్లెపల్లెకు రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, నెలనెలా పంచాయతీలకు నిధులు, కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో, ఎమ్మార్వోల ఆఫీసులే అందుకు తార్కాణం. హైదరాబాద్‌ను జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దారు. తెలంగాణ ఆధ్యాత్మిక శిఖరంగా యాదగిరిగుట్టను రూపుదిద్దారు. ఇలాంటివి కాంగ్రెస్ పాలకులు కలలోనైనా ఊహించగలరా? కొత్త రాష్ట్రం ఏర్పడగానే ఉద్యోగులకు వేతనాలు పెంచి పీఆర్సీ ఇచ్చారు. ఆసరా పింఛన్లు పెంచారు. లక్షలాది డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించారు. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (టిమ్స్) ఏర్పాటు చేసి హైదరాబాద్ నలుమూలలా దవాఖానలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రతీ జిల్లాలో కొత్తగా ఆస్పత్రుల భవనాలు కట్టించారు. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు కూడా సగర్వంగా బతికేందుకు వేతనాలు పెంచింది కూడా కేసీఆర్ సర్కారే. అంతేకాదు, కాళేశ్వరం వంటి అద్భుతమైన ప్రాజెక్టు నిర్మించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయింది కూడా కేసీఆర్ జమానాలోనే. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, అలీసాగర్, గుత్ప, దేవాదుల వంటి ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు ఎస్సారెస్పీ పునరుజ్జీవం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. గ్రామాల్లో చెక్‌డ్యాంలు, చిన్నచిన్న ఎత్తిపోతల పథకాలకు లెక్కేలేదు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతు బీమా, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలు లాంటి పథకాలను అమలు చేసింది. బోనాలు, బతుకమ్మ పండుగలను ఘనంగా జరిపించిన ఘనత ముమ్మాటికీ కేసీఆర్ సర్కారుదే. ఈ రోజు రేవంత్‌రెడ్డి కూర్చున్న పరిపాలనా భవనం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం, దాని ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం, దానిపక్కనే ఆకాశాన్నితాకేలా నిర్మించిన అంబేద్కర్ విగ్రహం.. రేవంత్ రెడ్డి తరచూ సమీక్షలు నిర్వహించేందుకు ఉపయోగిస్తున్న పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్.. హైదరాబాద్ నగరంలో నిర్మించిన తీగల వంతెన సహా పదుల సంఖ్యలో ఉన్న ఫ్లై ఓవర్‌లు, అండర్‌పాస్‌లు, లింక్ రోడ్లు.. మెట్రో రైల్ నిర్మాణం.. చేపట్టింది కేసీఆర్ ప్రభుత్వమే. కేసీఆర్ సర్కారు తెచ్చిన నాలుగు లక్షల కోట్ల అప్పుల్లో నుంచే వీటన్నింటిని నిర్మించారు. కేసీఆర్ తెచ్చిన ప్రతీ పైసా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయడానికి దోహదం చేసింది. తెలంగాణ తలసరి ఆదాయం మూడు రెట్లకుపైగా పెరగడమే అందుకు నిదర్శనం. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తెలంగాణ పేరు తెచ్చుకున్నదంటే దానికి కారణం బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ మార్గదర్శనంలో జరిగిన ప్రగతే. రాష్ట్రంలో 18 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు గడిచిన ఏడాదిన్నరలో ఏం సాధించిందంటే చెప్పడానికి ఏమీ లేదు. గట్టిగా ఒక్కటంటే ఒక్క పథకాన్నైనా చూపించగలదా? ఆరు గ్యారెంటీలను అమలు చేశామని చెప్పగలదా? పదేండ్ల కాలంలో నాలుగు లక్షల కోట్లు అప్పుతో కేసీఆర్ చేసిన ప్రగతి రాష్ట్రం మొత్తం కనిపిస్తున్నది. ఇప్పుడు రెండు లక్షల కోట్లు అప్పు తెచ్చిన రేవంత్ ఎక్కడైనా తట్టెడు మట్టి ఎత్తారా? ఇదంతా కప్పిపుచ్చుతూ తెలంగాణకు కేసీఆర్ ఏమీ చేయలేదన్న దుష్ప్రచారం చేస్తూ కాంగ్రెస్ కాలయాపన చేస్తున్నది. అయితే, ఇలాంటి దుష్ప్రచారం తాత్కాలికమే. డైవర్షన్ పాలిటిక్స్ ఎంతో కాలం సాగవు. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్నది ఒక్కటే. కాంట్రాక్టర్లను పిలవడం.. కమీషన్లు పిండుకోవడం తప్ప మరొకటి లేదు. హైదరాబాద్‌ను లండన్‌లా చేస్తాం.. థేమ్స్ నది లెక్క చేస్తానని చెప్పడం తప్ప రేవంత్‌రెడ్డి చేసిందేమైనా ఉందా? రాష్ట్రానికి నెలకు పన్నుల రూపేణా రూ.18,500 కోట్లు ఆదాయం వస్తున్నదని రేవంత్ స్వయంగా చెప్పారు. మరి రెండేండ్లలో ఈ రూపంలో వచ్చిన ఆదాయం దాదాపు రూ.4 లక్షల కోట్లు. దీనికి తోడుగా రెండు లక్షల కోట్ల అప్పులు చేశారు. అంటే మొత్తం రూ.ఆరు లక్షల కోట్లు. ఈ డబ్బంతా ఎకడికి పోయింది? ఎవరి జేబుల్లోకి ప్రవహిస్తున్నది? ఈ డబ్బుతో ప్రజలకు చేసిన మంచి ఏమిటో రేవంత్ చెప్పగలరా? ఇప్పటికే రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్‌రెడ్డి.. తన పదవీకాలంలో మరో రూ.4 లక్షల కోట్లకుపైగా అప్పు చేయడం ఖాయంగా కనిపిస్తున్నది. అయినా కేసీఆర్‌లా కనీసం ఒక్క ప్రాజెక్టును, ఒక్క పథకాన్ని అమలు చేస్తారా అన్నది అనుమానమే. తెలంగాణ ఆత్మ కేసీఆర్.. తెలంగాణ హృదయస్పందన కేసీఆర్. తెలంగాణను ఒక స్థాయికి చేర్చి దేశంలోనే సంపన్న రాష్ట్రంగా నిలిపిన దార్శనికుడు కేసీఆర్. ఎంతసేపూ ఆయన మీద దుమ్మెత్తి పోయడమేనా? మంచి పేరు తెచ్చుకోవాలంటే కేసీఆర్ కన్నా ఎక్కువ మేలు చేసి ప్రజలను మెప్పించాలి. అంతేకానీ, తిట్లు, వెకిలిమాటలతో ఎంతో కాలం ప్రజలను మభ్యపెట్టలేరు. ఈ విషయాన్ని ఆయన గుర్తిస్తే మంచిది.

# వైసీపీ నేతల వ్యాఖ్యలపై.. చర్యలు తీసుకోరా?




మహిళల ఆత్మాభిమానాన్ని, అక్కచెల్లెమ్మల గౌరవ మర్యాదలను మంటగలిపే విద్వేష వ్యాఖ్యలు ఎవరు చేసినా క్షమించరాని నేరం. ఆడబిడ్డలను నోటికొచ్చినట్లు తిడుతున్న వైసీపీ నాయకులపై కొరడా ఝుళిపించకుండా ఉత్తుత్తి ఖండనలతో సరిపెట్టడం సరికాదు. ఇలాంటి వారిని ప్రభుత్వం కట్టడి చేయాలి. మహిళల మీద నిరంతరం విద్వేషాన్ని వెళ్లగక్కే వారి బుద్ధులు మారవని మాజీ ఎమ్మెల్యే నల్లపు రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలతో మరోసారి రుజువైంది. ఆయన చేసిన వ్యాఖ్యలతో సభ్య సమాజం సిగ్గుతో తలదించుకొన్నది. గన్ రెడ్డి వీరవిధేయులు అందరూ మహిళల మీద కారుకూతలు కూస్తూ మహిళా శత్రువులుగా మారారు. వారికి మహిళలంటే గిట్టదు.. కొవ్వూరు ప్రస్తుత ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం విచారకరం. సోదర సమానురాలైన ఒక మహిళా ఎమ్మెల్యేను ఉద్దేశించి ఇంత నీచంగా మాట్లాడటం చూసి ప్రజలు విస్తుపోతున్నారు. మహిళా ఎమ్మెల్యే వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నా ప్రసన్న కుమార్ మాత్రం తానూ చేసిన వ్యాఖ్యలు నిస్సిగ్గుగా సమర్థించుకుంటూ తన మాటలకు కట్టుబడే ఉన్నాను అంటున్నాడంటే ఆయన నిలువెల్లా నీచ రాజకీయానికి నిదర్శనం.

ఈ వ్యాఖ్యలను ఉపేక్షిస్తే..

మహిళలపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని పదేపదే చెబుతున్న కూటమి ప్రభుత్వం ప్రకటనలతోనే సరిపెడితే రాష్ట్ర పరువు మంట కలిసిపోతుంది. బూతుల ప్రబుద్ధులను కట్టడి చేసి మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వైసీపీ పిశాచ గణాలపై సుమోటోగా చర్యలు తీసుకోవడం ప్రభుత్వం విధ్యుక్త ధర్మం. మహిళలను అవమానించే ప్రయత్నం చేయడం క్రిమినల్ నేరం. దానికి అనుగుణంగానే చర్యలు తీసుకోవాలి. విద్వేష వ్యాఖ్యలపై ఫిర్యాదులు వచ్చేవరకు ఆగాల్సిన పనిలేదని, ప్రభుత్వాలే సుమోటోగా కఠిన చర్యలు తీసుకోవాలన్న న్యాయవ్యవస్థ ఆదేశాలు కూడా ఉన్నాయి. మహిళలపై వైసీపీ ప్రబుద్ధుల విద్వేష వ్యాఖ్యలు ఒక దశను దాటి పోయాయి. వాటిని అలాగే ఉపేక్షిస్తే మహిళా భద్రత ప్రమాదంలో పడుతుంది. మహిళలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రజా జీవితంలో ఉండి సభ్యత, సంస్కారాలకు తిలోదకాలు ఇచ్చిన వారికి జుగుప్సే ఆదర్శంగా మారింది. వారు మాట్లాడే భాష ఇంటా, బయట అందరికీ రోత పుట్టిస్తుంది. ఆ నాయకులు వివేకం, ఇంగితం లేని వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్ర పరువును గంగపాలు చేస్తున్నారు.

### ఓడినా.. మారలే!

నిజానికి వైసీపీ నాయకులకు మహిళలు అంటే ప్రేమ, గౌరవం లేదు. బూతులు తిట్టడం, ప్రజాధనం దోచుకు తినడం తప్ప వాళ్లకు మరొకటి తెలియదు. గతంలో అమరా వతి మహిళా రైతులపై, చంద్రబాబు కుటుంబంపై, పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితంపై, తమను ఎదిరించిన వారందరి కుటుంబాల మహిళలపై వెకిలి కూతలు కూస్తూ వైసీపీ నాయకులు పొందిన పైశాచికానందం దేశమంతా చూసింది. ఇలా ఇతర పార్టీ నేతలనూ, వారి ఇళ్లలోని ఆడవాళ్లనూ పచ్చిబూతులు తిడుతుంటే విషపు నవ్వులు నవ్వుతూ వేడుక చూసినందుకే జనం గత ఎన్నికల్లో ఓడ గొట్టారు. ఇప్పటికైనా మారారు అనుకుంటే వారి వికృత గణాలకు సహజ సిద్ధమైన రోత బుద్దులు మరింత హద్దులు దాటుతున్నాయి. అమరావతి అభివృద్ధిని ఓర్చుకోలేక అమరావతి వేశ్యల రాజధాని అని జుగుప్సాకర తిట్ల దండకాన్ని జగన్ అనుచరగణాలు ఆయన సొంత మీడియాలోనే మహిళలను దారుణంగా అవమానించారు.. మహిళలను కనీసం మనుషులుగా కూడా చూడలేదు. కేసులు, అరెస్టులు బూతులతో వారిని చిత్రహింసలు

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు-మంత్రి నారాయణ

**నెల్లూరు నగరం పై దృష్టి పెట్టిన మంత్రి నారాయణ, సమస్య లేని నగరంగా చూడాలన్నదే లక్ష్యం.**

**కార్పొరేషన్, ఇంజనీరింగ్, ప్రజారోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి.**

**కార్పొరేషన్ సిబ్బందికి స్వీట్ వార్నింగ్ ఇచ్చిన మంత్రి .**

**సమస్యలపై నిరంతరం పర్యవేక్షించి పరిష్కరించాలి**



నెల్లూరు : ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హెచ్చరించారు. శనివారం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ ఇంజనీరింగ్, ప్రజారోగ్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నెల్లూరుని సమస్యలు లేని నగరంగా మార్చాలని అందుకు అధికారులు నైతిక బాధ్యత వహించాలన్నారు. కార్పొరేషన్ పరిధిలో సమస్యలు లేకుండా చూడాలన్నారు. నగరవాసులు పురమిత్ర యాప్ ద్వారా అప్లోడ్ చేసిన సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు.. క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కార మార్గం చూడాలన్నారు.. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని.. కలుషిత నీరు వస్తుందని ఫిర్యాదు అందిన వెంటనే ఆ సమస్యను సత్వరమే పరిష్కరించాలన్నారు.. డ్రైన్ల పూడికతీత పనులపై నిత్యం పర్యవేక్షణ పెట్టాలని అధికారులకు తెలియజేశారు.. మంచినీటి పైప్లైన్ కోసం తవ్విన రోడ్ల మరమ్మత్తుల పనులను తక్షణమే చేపట్టాలని.. పార్కులు,ఎండ్ టు ఎండ్ సీసీ రోడ్లు త్వరగా పూర్తి చేయాలన్నారు.. పారిశుధ్యం పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఏ సమస్య కూడా నా వరకు రాకుండా చేసినప్పుడే అధికారులు బాగా పనిచేసినట్టన్నారు . ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని చర్యలు తప్పవని సుతిమెత్తగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి ,టీడీపీ ముఖ్యనేతలు ,కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు .

# ఉగ్రవాదుల్లా పేట్రేగిపోతున్నారు

## వైసీపీ నాయకులపై మంత్రి సవిత ఆగ్రహం



పెనుకొండ : ఉగ్రవాదుల్లా వైసీపీ నాయకులు పెట్రేగిపోతున్నారని, ఆ పార్టీ కార్యకర్తలకు నరకండి, చంపండి అంటూ ప్రజలపైకి ఉసుకొల్పుతున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. రేషన్ బియ్యం దోచేసి పేదల కడుపుకొట్టిన ఘనుడు పేర్ని నాని అని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. అయిదేళ్ల పాటు పాలన సాగించిన వైసీపీ నాయకులు అధికారం శాశ్వతం కాదన్న సత్యాన్ని తెలుసుకోకుండా చట్టాలను, నిబంధనలను అతిక్రమించి అక్రమ సంపాదనకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాటి అక్రమాలు బయటపడుతుండడంతో, వారి వెన్నులో చలిపుడుతోందని అన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుంటే అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు వణికిపోతున్నారు. జైలుకెళ్లాల్సి వస్తోందనే భయంతో కూటమి ప్రభుత్వంపైనా, అధికారులపైనా, ప్రజలపైనా కక్ష పెంచుకున్నారన్నారు. ఒక్కసారి ఛాన్స్ అంటూ కాళ్లావేళ్లా పడి అధికారంలోకి వచ్చిన తరవాత దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీని 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారన్నారు. దీంతో ఉగ్రవాదుల్లా పెట్రేగిపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రప్పా...రప్పా ...అని ఒకడు నరికేస్తామంటుంటే, చీకట్లో కన్నుకొడితే పని అయ్యిపోవాలి..అని మరొకడు అంటున్నాడని అన్నారు. చివరికి జగన్ కూడా రప్పా.... రప్పా...అని నరికితే తప్పు ఏముంది...? అని అంటున్నాడన్నారు. దళితుడైన సొంత పార్టీ కార్యకర్తను కారు కింద వేసి తొక్కించాడన్నారు. పేదల కడుపుకొట్టి రేషన్ బియ్యం దోచేసిన వైసీపీ నాయకుడు పేర్ని నాని కూడా నోరు పారేసుకుంటున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. పౌరసరఫరాల సంస్థకు అద్దెకు ఇచ్చిన గోదాములో నిల్వ ఉంచిన 4 వేల రేషన్ బియ్యం బస్తాలను పేర్ని నాని మాయం చేశాడని, ఇదే విషయమై కోర్టులో కూడా కేసు నడుస్తోందని తెలిపారు. మరో వైసీపీ నాయకుడు మహిళా ఎమ్మెల్యేను దూర్భాషలాడాడన్నారు. ఇలా పార్టీలోని నాయకులంతా తమ స్వార్ధ రాజకీయాల కోసం వైసీపీ కార్యకర్తలను పావులా వాడుకుంటున్నారన్నారు. ఇటువంటి వ్యక్తుల మాటలు నమ్మితే నష్టపోయేది వైసీపీ కార్యకర్తలే హితవు పలికారు. వైసీపీ నాయకులు ఎంత రెచ్చగొట్టినా కూటమి నాయకులు, కార్యకర్తలు రెచ్చిపోబోమని, సంయమనంతో ఉంటామని, రాష్ట్రాభివృద్ధే తమ లక్ష్యమని వెల్లడించారు. ప్రజలు కూడా వారి మాటలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# బెట్టింగ్ యాప్ బెదిరింపులు వస్తే సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేయండి ....

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల : బెట్టింగ్ యాప్ తరపున బెదిరింపు కాల్స్ వస్తే సైబర్ క్రైమ్ పోలీసు అధికారులు కు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఒక ప్రకటనలో కోరారు.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కోసం ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకు ఒకసారి జాబ్ మేళా ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారని తెలిపారు. యువత ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ఎక్కువ డబ్బులు తక్కువ సమయంలో సంపాదించ వచ్చనే ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ మాయలకు యువత ఆకర్షణ కు గురి కావడం ఆందోళన కలిగిస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. బెట్టింగ్ యాప్ లలో చిక్కుకున్న యువత చివరికి లక్షల రూపాయలు పోగొట్టుకొని, తల్లిదండ్రులకు, కుటుంబానికి ఆర్థిక భారం వేస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో యువత మానసిక ఒత్తిడికి గురిగాకుండా ధైర్యాన్ని పొందేలా మద్దత్తు గా తల్లిదండ్రులు ఉండాలని సూచించారు.అదే విధంగా ఆర్థిక ఇబ్బందులులో ఉన్నప్పుడు అక్రమ వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చి, తిరిగి వసూలు చేయుటకు బెదిరింపులు, దౌర్జన్యాలు చేస్తే, వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. కొంతమంది యువత బెదిరింపులు కు భయపడి, ఆత్మహత్యకు కూడా ప్రయత్నించారని, ఇది చాలా బాధాకరమని అన్నారు.

**యువతకు ఎమ్మెల్యే గారి సూచనలు:**

1. బెట్టింగ్ యాప్లకు దూరం అయి, చదువు, ఉద్యోగం, వ్యాపారంలో దృష్టి పెట్టాలి. 2. ఆర్థిక సమస్య ఉంటే తల్లిదండ్రులుకు లేదా పెద్దలకు చెప్పాలి. 3. అనుమానాస్పద యాప్ల నుండి లోన్ తీసుకోకూడదు. 4. బెదిరింపులు వస్తే వెంటనే సైబర్ క్రైమ్ లేదా పోలీస్స్టేషన్కి సమాచారం ఇవ్వాలి.ప్రభుత్వం తరపున ఇటువంటి యాప్లపై చర్యలు తీసుకుంటున్నామని, బాధితులకు అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత తాత్కాలిక డబ్బు ఆశలో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ఏ సమస్య వచ్చినా భయపడకుండా ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు.

# డ్రోన్ ఆపరేటర్ల శిక్షణతో యువతకు మంచి ఉపాధి లభిస్తుంది.. ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విప్లవత్మాక మార్పుల్లో భాగంగా వ్యవసాయ రంగంలో సాంకేతికతను అలవర్చుకుని మరింత మెరుగైన దిగుబడులు సాధించేందుకు డ్రోన్ వినియోగంలోకి తీసుకువచ్చారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. నేడు వర్లి గ్రామంలో గత నెల రోజులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి ఆధ్వర్యంలో వ్యోమిక్ కంపెనీ వారు ఉచితంగా యువతకు డ్రోన్ ఆపరేటింగ్ నందు శిక్షణ ఇవ్వడం జరిగింది.. శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు నేడు సర్టిఫికెట్లను అందజేశారు. పొలంలో మందు ఎలా స్ప్రే చేయొచ్చు తద్వారా, సమయం, మందు ఖర్చు కూడా తగ్గించుకోవచ్చని సూచించారి..శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నెలకు 18 వేల రూపాయలు నుంచి 40 వేల వరకు వేతనాలు వారి అనుభవం బట్టి ఇస్తారని తెలిపారు. తిరిగి రెండవ బ్యాచ్ మొదలవుతుందని యువత మరింత మెరుగైన శిక్షణ తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు..

# విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుంది.

**ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి అడుగడుగున జననిరాజనం**

**వెంకటాపురంలో ఇంటింటికి సుపరిపాలన ప్రచారంలో త్రాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన గ్రామస్తులు**

**తక్షణమే స్పందించి పది నిమిషాల వ్యవధిలోనే త్రాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే పల్లె సుందరా రెడ్డి,**

**శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండలం కేసాపురం పంచాయతీలో ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి,అడుగడుగునా జననీరాజనం పట్టిన కేసాపురం పంచాయతీ ప్రజలు .**



కొత్తచెరువు : కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఇందులో భాగంగానే అతి త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడతగా పిఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఐదువేల రూపాయలు రైతుల ఖాతాలో నిధులు జమ చేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు శుభవార్త తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం కేసాపురం పంచాయతీలో నిర్వహించిన ఇంటింటికి తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం గ్రామంలో గత 20 రోజులుగా త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అధికారులను వెంకటాపురానికి రప్పించి పది నిమిషాల్లోనే నేటి సమస్యను తీర్చడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమం కొనసాగుతోందని తెలియజేశారు. రాష్ట్రాన్ని దశ దిశ మార్చే అమరావతి రాజధాని పోలవరం నిర్మాణ ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇవి పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయి దేశానికే ఒక రోల్ మోడల్ గా ఏపీ తయారవుతుందన్నారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో అతి ప్రధానమైన 193 చెరువులకు మరియు రెండు రిజర్వాయర్లకు హంద్రీనీవా సుదల స్రవంతి ద్వారా కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన కర్తవ్యం అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను తాము పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మా జెండా అజెండా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయమన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రానికి ఎనలేని నష్టం జరిగిందని దాన్ని పూడ్చుకుంటూ అభివృద్ధి దిశగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళుతున్నాడని కొనియాడారు. ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులు వితంతువులు పెన్షన్ సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని అంతే కాకుండా మరి కొంతమంది ఇంటి సమస్యలను కూడా తీసుకొచ్చారని వీటన్నిటిని త్వరలోనే పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు.అనంతరం ఇంటింటికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పర్యటించి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను కరపత్రం ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు ఒలిపి శ్రీనివాసులు, రామకృష్ణ, సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి సాలగ్ గారి శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా కార్యదర్శి సాంకోట ఆదినారాయణ, తెలుగు తెలుగు మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మండల యూత్ ప్రెసిడెంట్ హర్షవర్ధన్ చౌదరి, కో క్లస్టర్ ఇంచార్జ్ సాయి కుమార్, ఎస్సీ సెల్ నాయకులు కేసాపురం శంకర, బీసీ సెల్ నాయకులు శివ, యూనిట్ క్లస్టర్ ఇంచార్జ్ లు బూత్ కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలే నా బలం వారి అడుగుల వెంటే నా అడుగులు

**ఇంటింటికీ నేనే వస్తా, వింటా, పరిష్కరిస్తా**

**ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలన్నదే నా లక్ష్యం**

**సంక్షేమాన్ని నిలబెట్టే పాలన %-%అబివృద్ధికి అహర్నిశలూ కృషి**

**రాజకీయాలకతీతంగా సేవే మా మార్గం**

**వైద్యం, విద్య, ఉద్యోగం %-% ప్రతి ఒక్కరికి చేరాలన్నదే కూటమి ఆరాటం**

**వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



ధర్మవరం, : ధర్మవరం పట్టణంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చేపట్టిన రెండో రోజు పాదయాత్రకు కూడా ప్రజల నుండి భారీ స్పందన వచ్చింది. ప్రజాభిమానంతో, సమస్యల పరిష్కారం దిశగా ఆద్యంతం కొనసాగింది. 18వ వార్డు రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర 19వ వార్డు ఇందిరా నగర్, 20వ వార్డు పీఆర్టీ వీధి వరకు సాగింది. ప్రజల హృదయాలకు మంత్రి నేరుగా దగ్గవుతూ, గడప గడపకీ వెళ్లి సమస్యలడిగి తెలుసుకుంటూ, వెంటనే పరిష్కారానికి అధికారులకు ఆదేశాలివ్వడంతో ప్రజలలో విశ్వాసాన్ని కలిగించారు. ఈ పాదయాత్రలో శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీమతి జకియా ఖానమ్, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఇందిరా నగర్ ప్రాంతంలోని ఓ లాండ్రీ దుకాణం వద్ద మంత్రి స్వయంగా ఇస్త్రీ పెట్టెతో అక్కడి నివాసితుని చొక్కాను ఇస్త్రీ చేసిన దృశ్యం ప్రజల గుండెల్లో నిలిచిపోయింది. "చిన్నతనంలో నేనే బట్టలు ఉతికి, నేనే ఇస్త్రీ చేసుకునేవాడిని... నేనెక్కడి నుంచి వచ్చానో ఎప్పటికీ మర్చిపోను" అంటూ ఆయన చిరునవ్వుతో చెప్పిన మాటలు ప్రజల మనసులను తాకాయి. ఇది ఆయనలోని వినయం, మానవత్వం, ప్రజలతో అనుసంధానానికి నిదర్శనంగా నిలిచింది. ఈ పాదయాత్రలో భాగంగా పలువురు నివాసితులు మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు. ఇంటి పట్టా ఉన్నా ఇల్లు లభించకపోవడం, మురికి కాలువల సమస్యలు, సీసీ రోడ్ల అవసరం, జనావాసాల్లో జంగిల్ క్లియరెన్స్, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి వంటి అంశాలపై ప్రజలు వినతులు వినిపించారు. ఇందుకు స్పందనగా మంత్రి త్వరలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. అలాగే టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు ఇళ్లు ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. గాంధీనగర్ ప్రాంతంలో రైల్వే లైన్ పక్కనున్న ఇంటి స్థలాలకు రక్షణగా కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రి తగిన ఆదేశాలిచ్చారు. అదే సమయంలో తల్లికి వందనం వంటి పథకాలు చాలా మందికి అందకుండా ఉన్నాయన్న అంశంపై స్పందిస్తూ, ప్రతి అర్హుడికి సంక్షేమం అందేలా చూస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయ వివక్ష ఉండకూడదన్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి వాటర్ సప్లైలో పనిచేస్తున్న 538 మంది కార్మికులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి మూడు నెలలుగా వేతనాలందడంలేదని మంత్రి కి విన్నవించుకున్నారు. సమస్యను సీరియస్గా పరిగణించిన మంత్రి వెంటనే పరిష్కారించాలని సంబంధిత శాఖ అధికారుల్ని ఆదేశించారు. ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపరిచేందుకు అహర్నిశలూ పాటుపడుతున్నాం:మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ పాదయాత్రలో భాగంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ... ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం అహర్నిశలూ పనిచేస్తోందన్నారు. గతేడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు దక్కిన విజయం జూన్ లోనే దీపావళి వచ్చిందన్న విధంగా ప్రజలు భావించారన్నారు. అటవిక పాలనకు ముగింపు, ప్రజలకోసం పనిచేసే పాలనకు ఆరంభం అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నాయకత్వం, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ సహకారం, ప్రధాని నరేంద్ర మోదీ మద్దతుతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను ప్రజలముందు ఉంచారు. రూ. 15,000 తల్లికి వందనం, పింఛన్ల పునరుద్ధరణ, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ప్రజారోగ్యం, యువత కోసం ఉద్యోగావకాశాలు, రైతుల కోసం ప్రోత్సాహకాలు, మహిళా సాధికారత, చేనేతల అభివృద్ధి కోసం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్, మరియు ధర్మవరం పట్టణంలో శుభ్రత, నీటి సరఫరా వంటి అంశాలపై ప్రగతిశీల పాలన కొనసాగుతోందని చెప్పారు."ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే నా లక్ష్యం. పాలన అనేది మినహాయింపులు లేకుండా, ప్రతి ఇంటికి చేరాలి. నేనింకా వింటాను, మీతో నడుస్తాను, సుపరిపాలన అందిస్తాను %-% ఎందుకంటే ప్రజలే నా బలం. వారి నమ్మకమే నాకు మార్గదర్శకం" అని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీమతి జకియా ఖానమ్, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, విద్యుత్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి పట్టణ అధ్యక్షులు సుధాకర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి...

**ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి...**

**అంబికా ఫౌండేషన్ సేవలు అభినందనీయం....**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి .ఐఏఎస్...**

**ఉపాధి కల్పనే లక్ష్యం**

**ఎంపి అంబికా లక్ష్మీనారాయణ**


**మెగా జాబ్ మేళాకు భారీ స్పందన...**



అనంతపురం : చదువుకున్న నిరుద్యోగ యువకులు ఆత్మవిశ్వాసంతో ఉపాధి అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి . ఐఏఎస్ తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం పార్లమెంట్ సభ్యులు, ఓబీసీ, కేంద్ర సిల్క్ బోర్డ్, లేబర్, టెక్స్టైల్స్ మరియు నైపుణ్యాభివృద్ధి కమిటీ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అంబికా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్. కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి .ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅర్హులైన నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు పొంది ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని అలాగే మంచి లక్ష్యాలతో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ఎదిగి ఆర్థికప్రగతిసాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ యువతకు ఎంతో మార్గదర్శకంగా నిలిచారని అంబికా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు ఈరోజు మెగా జాబ్ మేళా జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ప్రాంతం అనంతపురం జిల్లా మూడవ స్థానంలో ఉందన్నారు.జిల్లాలోని ఎంతోమంది నిరుద్యోగ యువత ఉపాధి కోసంప్రయత్నంచేసుకుంటారని అలాంటి వారికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. దాదాపు 25 పైగా వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధుల సహకారంతో అంబికా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ఎంతోఅభినందనీయమన్నారుయువతకు తమవంతుగా ప్రోత్సహిస్తున్న అంబికా ఫౌండేషన్ నిర్వాహకులను కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా తపన పడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం స్పూర్తిదాయ కమని కలెక్టర్ తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిపే విధంగా స్వర్ణాంధ్ర విజన్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఇందులో అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని వాటి అమలుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ విజన్ లో భాగంగా యువతకు కూడా ఉద్యోగ, ఉపాధి కల్పనతో పాటు ఆర్థిక అభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్రవిజన్ ముఖ్య లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అవకాశాలపై ఈరోజు హాజరైన నిరుద్యోగ యువత అలసత్వం ప్రదర్శించకుండా ఉపాధి ఉద్యోగ అవకాశాలను పొందాలన్నారు. ఉద్యోగ భద్రత ఉన్నప్పుడే సమాజంలో గౌరవం పొందవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ మెగా జాబ్ మేళాలో ఎక్కడ అవకాశం ఉన్నా కూడా ఆ ప్రాంతాలకు వెళ్లి అక్కడ కష్టపడి ,ఇష్టపడి పనిచేసి ఆయాసంస్థలయాజమాన్యాలకు మంచి పేరు తీసుకొని వచ్చేవిధంగాకృషిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈరోజు అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల తో పాటు చిత్తూరు, కర్నూలు తదితర ప్రాంతాల నుంచి మెగా జాబ్ మేళాలో పాల్గొనడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ ప్రాజెక్టుల స్థాపన కొరకు భూ సేకరణ పనులు జరుగుతున్నాయని తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు సులభతరంగా ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఉన్న ఈ పరిశ్రమలలో ఉద్యోగాలకు ఎంపికై మంచి భవిష్యత్తు పొందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షిస్తూ నిరుద్యోగ యువతకు "ఆల్ ద బెస్ట్ " అని తన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూయువతకు ఉపాధి కల్పనే ముఖ్య లక్ష్యంమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిరుద్యోగులను ఆదుకునే విధంగా అనేక పథకాలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని భావించి ప్రధాని నరేంద్ర మోది నేతృత్వంలో యువతను అనేక విధాలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఎంపీ తెలిపారు. అలాగే రాష్ట్రంలో అర్హులైన ప్రతి యువతకు నైపుణ్య అభివృద్ధి సంస్థద్వారాఉపాధిఅవకాశాలు కల్పించి సమాజంలో గుర్తింపు ఉండే విధంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా స్వర్ణాంధ్ర 20 47 విజన్ కు స్ఫూర్తిగా భవిష్యత్తులో అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలు రూపొందించుకొని వాటి అమలుకు కృషి చేస్తామని ఎంపీ తెలిపారు. హైదరాబాద్ నగరం ను ప్రపంచ స్థాయిలో హైటెక్ సిటీగా గుర్తింపు తెచ్చారని తెలుగుజాతి గర్వపడే విధంగాముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వ భాగంగాఅనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు.అంబికా ఫౌండేషన్ అభివృద్ధి పథంలో ముందుకు సాగిపోతూనే యువతకు ఉపాధి కల్పించాలని ధ్యేయంతో వివిధ కంపెనీల సహకారంతో నేటి మెగా జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ జాబ్ మేళా కు సంబంధించి ఆన్లైన్ ద్వారా సుమారు 1600 మంది దరఖాస్తు చేసుకున్నారని, ప్రస్తుతం 2000 దాకా వచ్చిన అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. 2009 సం" లో అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు అంబికా ఫౌండేషన్ స్థాపించి ఇప్పటివరకు విద్యా, క్రీడాభివృద్ధి,వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో కూడా వీలైనంతగా ఫౌండేషన్ ద్వారా వివిధ కార్యక్రమాలను నిర్వహించడంజరిగిందన్నారు. తొలిసారి నిర్వహించిన జాబ్ మేళాలో 200 మంది దాకా నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు అంబికా ఫౌండేషన్ ద్వారా కల్పించామని ఈరోజు రెండవ దశలో నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం తనకెంతో ఆనందంగా ఉందని ఇంత పెద్ద ఎత్తున స్పందన లభించడం గొప్ప విషయం అన్నారు. గత ఎన్నికల సమయంలో తాను యువతను ప్రోత్సహిస్తానని మాట ఇచ్చానని దానికి అనుగుణంగానే ఈరోజు ప్రముఖకంపెనీలప్రతినిధులతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అంబికా ఫౌండేషన్ దినదినాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న వారందరికీ ఎంపి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మెగా జాబ్ మేళాలో వందలాదిమంది నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తనయుడు డా.జి.వి.వీక్షిత్ మాజీ నగర మేయర్ స్వరూప, ప్రముఖ న్యాయవాది పరిటాల శైలజ వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు నిరుద్యోగ యువతీ యువకులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వేడుకకు ఏడాది పూర్తి





అనంత్ అంబానీ - రాధికా మర్చంట్ పెళ్లి వేడుక ప్రపంచాన్నే అబ్బురపరిచింది. సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఈ వేడుక కొనసాగింది. దేశంలో ప్రముఖ ఆధ్యాత్మిక గురువులతో పాటు ప్రపంచ దిగ్గజాలు, సినీ, స్పోర్ట్స్ సెలబ్రిటీలు ఈ వేడకకు హాజరయ్యారు. ఈ పెళ్లి సందర్భంగా అంబానీ ఫ్యామిలీ చేపట్టిన సామాజిక కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలిచాయి.సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజు ఇండియాలో జరిగిన ఓ పెళ్లి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ప్రపంచ అతిరథ మహారథులంతా ఆ పెళ్లికి హాజరయ్యారు. కొన్ని రోజుల పాటు జరిగిన పెళ్లి వేడుకలు అందరినీ అబ్బురపరిచాయి. ఆ పెళ్లి మరెవరిదో కాదు ప్రపంచ కుబేరుడు ముఖేష్ అంబానీ %-% నీతా అంబానీ కొడుకు.. అనంత్ అంబానీ %-% రాధిక మర్చంట్ లది. సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఈ పెళ్లి వేడుక జరిగింది. పెళ్లి సందర్భంగా వారు ఎన్నో సామాజిక కార్యక్రమాలు సైతం చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారు. హిందూ సంప్రదాయంలో వివాహం కేవలం ఒక ఒప్పందం మాత్రమే కాదు.. అదొక పవిత్ర బంధం. కలకాలం ఒకరికొకరం తోడుంటామనే నిబద్ధతతో ముడిపడి ఉన్నది. కానీ నేటి ఆధునిక కాలంలో మన ఆచారాలను మర్చిపోతున్నారు. మరికొంతమంది తూతూమంత్రంగా మమా అనిపిస్తున్నారు. కానీ అంబానీ ఇంట జరిగిన పెళ్లి మాత్రం అలా జరగలేదు అడుగడుగునా సంప్రదాయాలు ఉట్టిపడేలా వివాహ వేడుక నిర్వహించారు. దీన్ని బట్టే అంబానీలు సంప్రదాయాలకు, ఆచారాలకు ఎంత విలువ ఇస్తారో అర్థం చేసుకోవచ్చు.ఇలాంటి పెళ్లి వేడుకతో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిందని చెప్పొచ్చు. అంతేకాకుండా ఈ పెళ్లి వేడుకకు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక గురువులతో పాటు ప్రపంచ ప్రముఖులు సైతం హాజరయ్యారు. ద్వారకకు చెందిన స్వామి సదానంద సరస్వతి, శంకరాచార్య, జోషిమఠానికి చెందిన స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి, శంకరాచార్య, ఇస్కాన్‌కు చెందిన గౌరంగ్ దాస్ ప్రభు, సాధువు గౌర్ గోపాల్ దాస్, దేవప్రసాద్ మహరాజ్, బాలక్ యోగేశ్వర దాస్, వంటి ఎంతో మంది ధర్మ గురువులు ఈ వేడుకకు హాజరయ్యారు. అంతేకాకుండా ప్రపంచ దిగ్గజ కంపెనీల సీఈఓలు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, సినీ, స్పోర్ట్స్ ప్రముఖులు, ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఇక పెళ్లివేడుక సందర్భంగా మానవత్వాన్ని చూపించి ప్రజలకు సేవ చేయడం ప్రశంసనీయం. సేవ చేయాలనే సూత్రాన్ని వారు అక్షరాలా అనుసరించారు. వివాహ సమయంలో నవీ ముంబైలోని రిలయన్స్ కార్పొరేట్ పార్క్‌లో 50 పేద జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. అంతేకాకుండా ప్రతిరోజూ వెయ్యి మందికి భోజనాలు పెట్టారు. వివిధ రకాల వివాహ వేడుకలు చాలా రోజుల పాటు కొనసాగాయి. వచ్చిన అతిథులను అలరించడానికి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.వివాహానికి ఎటువంటి అంతరాయం కలగకుండా వివిధ పూజలు నిర్వహించారు. అంతేకాకుండా వివాహ వేడుకలో భారతీయ దుస్తుల కోడ్‌ను మరచిపోలేదు. దేశ గొప్ప సాంస్కృతికవారసత్వాన్ని ఈ పెళ్లి వేడుకలో అద్భుతంగా ప్రదర్శించారు. రాధిక మర్చంట్ అనంత్అంబానీవివాహంసంప్రదాయం,ఆధ్యాత్మికతపరంగా ఒక గొప్ప వేడుకగా నిలిచిపోయింది.

## భారతీయుల కోసం భారీ ఆఫర్ ప్రకటించిన ఎలాన్ మస్క్..! 48 శాతం తగ్గింపుతో చౌవకా..



ఎలాన్ మస్క్ %శ% సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ భారతదేశంలో తన ప్రీమియం చందాల ధరలను గణనీయంగా తగ్గించింది. మొబైల్ వినియోగదారులకు 48 శాతం వరకు, వెబ్ వినియోగదారులకు 34 శాతం వరకు తగ్గింపులు లభిస్తున్నాయి. ప్రాథమిక చందా ధరలు కూడా తగ్గాయి.భారతీయుల కోసం ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్ భారీ ఆఫర్‌ను ప్రకటించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ భారతదేశంలోని తన వినియోగదారులకు సబ్‌స్క్రిప్షన్ ఫీజులను గణనీయంగా తగ్గించిందని నివేదికలు సూచిస్తున్నాయి. సోసిలా మీడియా ప్లాట్‌ఫామ్ 48 శాతం వరకు డిస్కౌంట్లను అందిస్తోంది. దాని పోర్టల్‌లోని అప్డేట్ ప్రకారం.. మొబైల్ యాప్ వినియోగదారులకు ప్రీమియం ఖాతా సబ్‌స్క్రిప్షన్ ఫీజును దాదాపు 48 శాతం తగ్గించారు. ఈ డిస్కౌంట్ నెలవారీగా ఖర్చును రూ.900 నుండి రూ.470కి తగ్గించింది. అదనంగా వెబ్ ఖాతాలకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఫీజు దాదాపు 34 శాతం తగ్గింది, రూ.650 నుండి రూ.427కి మారింది. ప్రీమియం, ప్రీమియం-ప్లస్ సేవల సబ్‌స్క్రైబర్లు వారి పేరు లేదా %×ణ% పక్కన చెక్‌మార్క్‌ను అందుకుంటారు.యాప్ స్టోర్‌లు విధించే అదనపు రుసుముల కారణంగా మొబైల్ యాప్ సబ్‌స్క్రిప్షన్ ధర రూ.470 ఎక్కువగా ఉందని గమనించబడింది. ప్రాథమిక సబ్‌స్క్రైబర్‌ల కోసం నెలవారీ సబ్‌స్క్రిప్షన్ రుసుములో 30 శాతం తగ్గింపు కూడా ఉంది, ఇది రూ.243.75 నుండి రూ.170కి తగ్గించబడింది. ప్రాథమిక ఖాతాదారులు పోస్ట్‌లను సవరించడానికి, పొడవైన పోస్ట్‌లను వ్రాయడానికి, నేపథ్య వీడియో ప్లేబ్యాక్‌ను ప్రారంభించడానికి, వీడియోలను డౌన్‌లోడ్ చేయడానికి అనుమతించే లక్షణాలను ఆనందిస్తారు.ప్రాథమిక ఖాతాలకు వార్షిక చందా రుసుము దాదాపు 34 శాతం తగ్గింది. గతంలో రూ.2,590.48గా ఉన్న దీని ధర ఇప్పుడు రూ.1,700గా ఉంది. ఎక్స్ ఖాతాలకు ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పుడు వెబ్ వినియోగదారులకు 26 శాతం తక్కువ రేటుతో రూ.2,570కి అందుబాటులో ఉంది. గతంలో ఇది రూ.3,470గా ఉండేది. ప్రీమియం ప్లస్ ఖాతాలు ఉన్న వినియోగదారులు ప్రకటన రహిత అనుభవాన్ని, కథనాలను వ్రాయగల సామర్థ్యాన్ని 4తో ను ఆస్వాదించవచ్చు. చివరగా, ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ మొబైల్ వెర్షన్ ధర ఇప్పుడు రూ. 3,000గా ఉంది. ఇంతకుముందు దాదాపు రూ. 5,100గా ఉండేది.

# ఒక రోజులో ఒకటి కంటే ఎక్కువ చలాన్లు జారీ చేయవచ్చా? నియమాలు ఏం చెబుతున్నాయి?



అదేవిధంగా ఒక డ్రైవర్ సీటు బెల్ట్ ధరించకుండా మొదటిసారి జరిమానా విధించిన తర్వాత మళ్లీ అదే తప్పు చేసినట్లయితే మళ్లీ చలాన్ జారి చేయవచ్చు. అంటే, ఏ సందర్భాలలో చలాన్ రోజుకు ఒకసారి మాత్రమే జారీ చేయబడుతుంది. అలాగే ఏ సందర్భాలలో..భారత ప్రభుత్వం రోడ్డుపై డ్రైవింగ్ చేయడానికి అనేక నియమాలను రూపొందించింది. ప్రతి ఒక్కరూ వాటిని పాటించడం తప్పనిసరి. మీరు ఈ నియమాలను పాటించకపోతే, మీరు భారీ జరిమానా చెల్లించాల్సి రావచ్చు.నియమాలు ఏమి చెబుతున్నాయి:ఒక డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించినప్పుడు అతనికి ట్రాఫిక్ పోలీసుల సహాయంతో లేదా రోడ్డుపై ఏర్పాటు చేసిన కెమెరాల సహాయంతో చలాన్ జారీ చేస్తారు. డిజిటల్ చలాన్ సౌకర్యం కారణంగా ఈ ప్రక్రియ మరింత వేగవంతం అయింది. కానీ చాలా మందికి ఒకసారి చలాన్ జారీ చేస్తే అదే రోజున మళ్ళీ చలాన్ జారీ చేయకూడదనే ఒక అపోహ ఉంది.ఇది కూడా చదవండి: %ూఅతీ ×అఎఖు జతీఘంష్ట్ర%: విమానం అందుకే కూలిపోయింది.. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై సంచలన నివేదిక!రోజు మొత్తంలో ఒక్కసారి మాత్రమే చలాన్ జారీ చేయవచ్చా?ఒకే నియమాన్ని ఉల్లంఘించినందుకు రోజుకు ఒకసారి మాత్రమే చలాన్ జారీ చేయవచ్చా? మోటారు వాహన చట్టంలో కొన్ని నియమాలు ఉన్నాయి. వీటికి రోజుకు ఒకసారి ఉల్లంఘిస్తేనే చలాన్ జారీ చేయబడుతుంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి హెల్మెట్ లేకుండా బైక్‌పై వెళ్లినప్పుడు ఒకసారి జరిమానా విధిస్తారు. అదే రోజు మళ్ళీ హెల్మెట్ ధరించనందుకు చలాన్ జారీ చేయరు.ఈ పొరపాటు చేస్తే పదేపదే జరిమానా ట్రాఫిక్ నిబంధనలలో కొన్ని పాటించకపోతే ఒకే రోజులో మీకు అనేకసార్లు చలాన్ జారీ అవుతుంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి అతివేగంతో వాహనం నడిపి చలాన్ పొంది కొన్ని గంటల తర్వాత మళ్ళీ వేగ పరిమితిని దాటితే, అతను మళ్ళీ చలాన్ పొందే అవకాశం ఉంది. దీనికి కారణం ఈ తప్పు మళ్లీ పునరావృతం కావడం వల్ల చలాన్ జారీ చేయవచ్చు.అదేవిధంగా ఒక డ్రైవర్ సీటు బెల్ట్ ధరించకుండా మొదటిసారి జరిమానా విధించిన తర్వాత మళ్లీ అదే తప్పు చేసినట్లయితే మళ్లీ చలాన్ జారి చేయవచ్చు. అంటే, ఏ సందర్భాలలో చలాన్ రోజుకు ఒకసారి మాత్రమే జారీ చేయబడుతుంది. అలాగే ఏ సందర్భాలలో పదేపదే జారీ చేస్తారు అనే నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల, రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, ప్రతి నియమ ఉల్లంఘనను భిన్నంగా పరిగణిస్తారని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. నియమాల గురించి సరైన సమాచారం కలిగి ఉండటం ద్వారా, మీరు జరిమానాను నివారించడమే కాకుండా, మీరు రోడ్డుపై సురక్షితంగా కూడా ఉండవచ్చు.

## భారత్‌లో ఇటాలియన్ స్కూటర్లు.. ఫీచర్స్ మామూలుగా లేవుగా..



ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్..ఇటాలియన్ ద్విచక్ర వాహన సంస్థ %ూఖీ% (వెలోసిఫెరో) ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో భారతదేశంలో తన కొత్త మాబ్‌స్టర్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మాబ్‌స్టర్ భారతదేశంలో కంపెనీ రెండవ మోడల్ అవుతుంది. కంపెనీ గతంలో %ూఖీ% టెన్నిస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ స్కూటర్ అవుతుంది. ఇందులో ఇన్-బిల్ట్ డాష్‌క్యామ్ వంటి అనేక అధునాతన లక్షణాలు ఉంటాయి.భారతదేశంలో బ్రిక్స్టన్ మోటార్ సైకిళ్లను కూడా విక్రయించే మోటోహాస్ ద్వారా %ూఖీ% భారతదేశానికి తీసుకువస్తోంది. %ూఖీ% మోబ్‌స్టర్ పెట్రోల్‌తో నడిచే స్కూటర్, ప్రత్యేకంగా యువ కస్టమర్ల కోసం రూపొందించారు. దీనిని ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ అలెశాంద్రో టార్టారిని రూపొందించారు. దీని లుక్ హై-పెర్ఫార్మెన్స్ స్ట్రీట్‌ఫైటర్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. దీని డిజైన్ చాలా పదునైనది, ఆకర్షణీయమైనదిగా ఉండనుంది. దీని బాడీపై చాలా కట్‌లు, మడతలు ఉన్నాయి. దీని ముందు భాగంలో %ణ=ా%లతో కూడిన ట్విన్ %ాజుణ% హెడ్‌లైట్లు, పొడవైన ఫ్లైస్క్రీన్, ఓపెన్ హ్యాండిల్‌బార్ ఉన్నాయి. సైడ్ ప్రొఫైల్‌లో తక్కువ బాడీవర్క్, ఎక్స్‌పోజ్డ్ ఇంజిన్, కాంపాక్ట్ సీటు ఉన్నాయి.ఇది కూడా చదవండి: %ూఅతీ ×అఎఖు జతీఘంష్ట్ర%: విమానం అందుకే కూలిపోయింది.. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై సంచలన నివేదిక!ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్‌లు ఉంటాయి. ఇందులో అల్లాయ్ వీల్స్ ఉంటాయి. వీటిపై ప్రీమియం టైర్లు ఉంటాయి. అయితే కంపెనీ పెద్దగా సమాచారాన్ని పంచుకోలేదు. ఇందులో ఫ్రంట్ డాష్‌క్యామ్, లిక్విడ్ కూలింగ్, స్విచ్చబుల్ %ూదీ% వంటి ఫీచర్లు ఉంటాయి. దీనితో, 5-అంగుళాల డిస్‌ప్లే అందుబాటులో ఉంటుంది. ఇది రైడ్ డేటా, నోటిఫికేషన్‌లు, కంట్రోల్ సిస్టమ్ ఉంటుంది. ఇది మొబైల్ స్క్రీన్ మిర్రరింగ్ సౌకర్యాన్ని కలిగి ఉంటుంది. తద్వారా నావిగేషన్, కాల్స్, మ్యూజిక్‌ను నియంత్రించవచ్చు. %ఖుదీ% ఛార్జింగ్ పోర్ట్ కూడా అందుబాటులో ఉంటుంది.శక్తివంతమైన ఇంజిన్ఇది లిక్విడ్-కూల్డ్‌గా ఉంటుందని, అంతర్జాతీయంగా ఈ స్కూటర్ 125 సిసి, 180 సిసి ఇంజిన్ ఎంపికలలో లభిస్తుంది. 125 సిసి ఇంజిన్ 11.8 బిహెచ్‌పి, 11.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. అయితే 180 సిసి ఇంజిన్ 17.7 బిహెచ్‌పి, 15.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 180 సిసి వెర్షన్ భారతదేశంలో లాంచ్ అవుతుందని నమ్ముతారు.మోటోహాస్ ఇండియా మొదట ఢిల్లీ, పూణే, బెంగళూరు, అహ్మదాబాద్, గోవా, కొల్హాపూర్, సాంగ్లి వంటి ముఖ్య నగరాల్లో మోబ్‌స్టర్ అమ్మకాలను ప్రారంభించి, తరువాత ఇతర నగరాలకు విస్తరిస్తుంది. రాబోయే కొన్ని నెలల్లో ఈ లాంచ్ జరుగుతుందని భావిస్తున్నారు. ఈ స్కూటర్ ఒక ప్రత్యేక విభాగాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది. ఇది రాబోయే హీరో జూమ్ 160, కొత్త అప్రిలియా 175, యమహా ఏరోక్స్ 155 వంటి ప్రీమియం స్కూటర్లతో పోటీ పడనుంది.

# ఇక ఆ వారంలో వరుసగా 2 రోజుల సెలవులు.. తెరపైకి సరికొత్త డిమాండ్




హైదరాబాద్ పాఠశాలల సెలవు డిమాండ్ వెనుక కారణాలు లేకపోలేదు. ఉపాధ్యాయులు రోజుకు 10 గంటల వరకు పనిచేస్తారని, అందుకే ఆదివారం సెలవులు సరిపోవని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దీంతో రెండో శనివారం కూడా పాఠశాలలకు సెలవు అవ్వాలనే డిమాండ్..వేసవి సెలవుల తర్వాత జూన్ 12 నుంచి పాఠశాలలు తెరుచుకున్న తర్వాత అన్ని పాఠ్యాంశాలతో బిజీగా తరగతులు కొనసాగుతున్నాయి. అయితే ఇప్పుడు పాఠశాలల విషయంలో ఓ డిమాండ్ మరింతగా పెరిగిపోతోంది. హైదరాబాద్‌లోని పాఠశాలలకు రెండవ శనివారం సెలవులు ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ క్యాలెండర్‌లో రెండవ శనివారాలు సెలవు దినాలుగా ఉంటాయని పేర్కొన్నప్పటికీ, కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ అన్ని చోట్ల సెలవు ఇవ్వడం లేదు. దీంతో సెలవులు అమలు కచ్చితంగా జరగాలని డిమాండ్ ఉంది.ఇది కూడా చదవండి: %ూఅతీ ×అఎఖు జతీఘంష్ట్ర%: విమానం అందుకే కూలిపోయింది.. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై సంచలన నివేదిక!ఉపాధ్యాయుల డిమాండ్ ఏంటి?దిమ్మదిరిగే ప్లాన్..రూ.1958 ప్లాన్‌తో 365 రోజుల వ్యాలిడిటీహైదరాబాద్ పాఠశాలల సెలవు డిమాండ్ వెనుక కారణాలు లేకపోలేదు. ఉపాధ్యాయులు రోజుకు 10 గంటల వరకు పనిచేస్తారని, అందుకే ఆదివారం సెలవులు సరిపోవని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దీంతో రెండో శనివారం కూడా పాఠశాలలకు సెలవు అవ్వాలనే డిమాండ్ వ్యక్తం అవుతోంది. పాఠశాలలు పాఠశాల సమయం తర్వాత ఇంట్లో చేయడానికి మళ్లీ పరిపాలనా పనులను కూడా ఇస్తాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. అయితే ప్రభుత్వం ప్రతినెల రెండో శనివారం సెలవు ఇచ్చినప్పటికీ హైదరాబాద్‌లోని పాఠశాలల్లో అదే ఎందుకు వర్తించడం లేదని అంటున్నారు. నగరంలో రెండో శనివారం సెలవు ఉండటం లేదని చెబుతున్నారు.ఇది కూడా చదవండి: రూ.50 వేలకే అద్భుతమైన ఎలక్ట్రిక్ స్కూటర్.. లైసెన్స్ అవసరం లేదు.. ఇబ్బంది లేదు.. మైలేజీ అదుర్స్! తెలంగాణ టుడేలో ప్రచురితమైన ఒక నివేదిక ప్రకారం, హైదరాబాద్ , ఇతర జిల్లాల్లోని ప్రైవేట్ పాఠశాలలు పేర్కొన్న శనివారాల్లో సెలవులు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేస్తూ పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్‌కు గురువారం ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రాన్ని టీపీటీఎల్ఎఫ్ , ఎస్ఎఫ్ఐ , డీవైఎఫ్ఐ ప్రతినిధులు సమర్పించారు. కాగా ప్రభుత్వం ఈ అంశంపై స్పందించాల్సి ఉంది.

# హైదరాబాద్‌లో సరికొత్త స్ఫూర్తిని రగిలించిన ఏస్ ప్రో




చిన్న వ్యాపారులకు బలం, భద్రత, పురోగతిలో సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఏస్ ప్రో హైదరాబాద్‌లో అడుగు పెట్టింది. ఈ కార్యక్రమంలో లైవ్ టెస్ట్ డ్రైవ్‌లు, ఫైనాన్సింగ్ విధానం, కమర్షియల్ వాహనాలకు ఇది సరికొత్త ఆరంభం అని చెప్పొచ్చు. హైదరాబాద్‌లో ఏస్ ప్రో ను ప్రారంభించడం టాటా మోటార్స్‌కు గర్వకారణమని కంపెనీ ప్రతినిధులు చెప్పారు.సమగ్ర అభివృద్ధి స్ఫూర్తితో టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ %-% టీవీ9 నెట్‌వర్క్ హైదరాబాద్‌లో ఏస్ ప్రో అబ్ మేరీ బారీ క్యాంపెయిన్‌ను ప్రారంభించాయి. ఈవీ, పెట్రోల్, బై-ఫ్యూయల్ వేరియంట్‌లతో ఏస్ ప్రో ఔత్సాహికులకు నమ్మకమైన, లాభదాయకమైన మొబిలిటీని అందిస్తుంది. పుణే, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ప్రభావవంతమైన లాంచ్‌ల తర్వాత, హైదరాబాద్ ఎడిషన్ కొత్త ఏస్ ప్రో ను ప్రారంభించింది. టెస్ట్ డ్రైవ్‌లు, ఫైనాన్స్ డెస్క్, టాటా లీడర్‌షిప్, బ్యాంకింగ్ భాగస్వాములతో ఈ ప్రో కొనసాగింది.దేశాభివృద్ధిలో భాగస్వాములు అయ్యేవారిని ప్రోత్సహించడమే తమ ఉద్దేశ్యమని టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్ %ం% బిజినెస్ హెడ్ పినాకి హల్దర్ అన్నారు. ఏస్ ప్రోను అత్యంత సురక్షితమైన, అత్యంత అనువైన ఉత్పత్తిగా అభివర్ణించారు. హైదరాబాద్‌లో ఏస్ ప్రో ను ప్రారంభించడం టాటా మోటార్స్‌కు గర్వకారణమని చెప్పారు. అదే సమయంలో ఇండస్ఇండ్ బ్యాంక్ తెలుగు రాష్ట్రాల హెడ్ పవన్ జుపూడి ఫైనాన్సింగ్‌కు సంబంధించిన విషయాలను వివరించారు. బెస్ట్ ఫైనాన్సింగ్ ప్యాకేజీలో భాగంగా సరికొత్త స్కీమ్స్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఏస్ ప్రో ఒక వాహనం కాదు.. స్మాల్ కమర్షియల్ వెహికిల్ రంగంలో ఒక విప్లవం అని కంపెనీ చెబుతోంది.

## డీమార్ట్‌లో తెగ షాపింగ్ చేస్తున్నారా? ఈ ఒక్కటి తెలిస్తే డిస్కౌంట్ కంటే ఎక్కువే..

డీ మార్ట్‌లో డిస్కౌంట్లు ఎక్కువగా ఉన్నాయని తెగ షాపింగ్ చేస్తున్నారా.? అయితే కొంచెం ఆగండి. ఈ వార్త చదివేయండి. ఈ ఒక్క పని చేస్తే.. డిస్కౌంట్లు కంటే ఎక్కువగా డబ్బు ఆదా చేయవచ్చు. మరి అదేంటో ఇప్పుడు తెలుసుకుందామా.. ఆ వివరాలు..బట్టలు, పండ్లు, నిత్యావసర వస్తువులు.. ఇలా దొరకని వస్తువు అంటూ ఏది ఉండదు. డిస్కౌంట్లు, 1o1 ఆఫర్లు లాంటివి పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంది. ప్రతీ వారం నార్మల్‌గా ఇంటి షాపింగ్ చేయడం వరకు ఓకే.. ఆఫర్లు పెట్టారు కదా అని తెగ షాపింగ్ చేస్తుంటే.. ఓసారి ఇది చూడండి. డీమార్ట్.. బట్టలు, పండ్లు, నిత్యావసర వస్తువులు.. ఇలా దొరకని వస్తువు అంటూ ఏది ఉండదు. డిస్కౌంట్లు, 1o1 ఆఫర్లు లాంటివి పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంది. ప్రతీ వారం నార్మల్‌గా ఇంటి షాపింగ్ చేయడం వరకు ఓకే..ఆఫర్లు పెట్టారు కదా అని తెగ షాపింగ్ చేస్తుంటే.. ఓసారి ఇది చూడండి.

# ఒక్క లవంగం మీ జీవితాన్నే మార్చేస్తుంది.. ఎలా అంటే?











లవంగం ఆరోగ్యానికి చాలా మంచిది. సుగంధ ద్రవ్యాలలో ఒక్కటైన దీనిని ప్రతి రోజూ ఒకటి తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయంట. ముఖ్యంగా ఇది మిమ్మల్ని ఆసుపత్రి వైపుకు మళ్లకుండా చేసి మీ జీవితాన్నే ఆనందంగా మార్చుతుందంట. కాగా, అది ఎలానో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ప్రతి ఒక్కరి వంట ఇంట్లో ఉండే దినుసుల్లో లవంగాలు ఒకటి. దీనిలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయంట. అయితే ఈ లవంగాన్ని ప్రతి రోజూ ఉదయం ఒకటి నమలడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని చెబుతున్నారు వైద్య నిపుణులు. ముఖ్యంగా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ శరీరానికి చాలా మేలు చేస్తాయంట.


ప్రతి రోజు ఒక లవంగాన్ని నమలడం వలన ఇది కాలేయ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందంట. అలాగే, లవంగం డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుందంట. ఇందులో ఉండే ఔషధ గుణాలు, ఖనిజాలు పుష్కలంగా ఉంటం వలన ఇవి ఆక్సీకరణ ఒత్తిడి, వాపు సమస్యలను తగ్గిస్తుంది. అదే విధంగా కాలేయ పనితీరును మెరుగు పరిచి, ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తుందంట.

ప్రతి రోజూ ఉదయం ఒక లవంగాన్ని నమలడం వలన ఇది రక్తంలోని చక్కెరను నియంత్రణలో ఉంచుతుందంట. ఇందులో ఉండే నైగ్రిస్ అనే సమ్మేళనం రక్త కణాలలోని చక్కెరను తొలిగించి, ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాల పనితీరును మెరుగు పరుస్తుందంట. ముఖ్యంగా టైప్ 2 మధుమేహాన్ని తగ్గిస్తుందంట. అందుకే మధుమేహ వ్యాధి గ్రస్తులు రోజూ ఒక లవంగం తీసుకోవడం చాలా మంచిదంట.


రోజూ ఉదయం ఒక లవంగాన్ని నమలడం వలన ఇది నోటిలో, పేగులలోని జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని మెరుగు పరిచి, జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. అలాగే దీనిని మీరు ఆహారంలో చేర్చుకోవడం వలన కూడా కడుపు సంబంధ సమస్యల నుంచి ఉపశమనం కలిగించి, అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుందంట.

ఎముకల ఆరోగ్యానికి లవంగం చాలా మంచిదంట. అందువలన ప్రతి రోజూ ఉదయం ఒక లవంగం తీసుకోవడం వలన ఇది ఎముకలను బలంగా తయారు చేస్తుందంట. అంతే కాకుండ దంత ఆరోగ్యానికి కూడా ఇది చాలా మంచిదంట. లవంగం నమలడం వలన ఇది చిగుళ్ల సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుందంట.

# ఉదయాన్నే గోరు వెచ్చటి నీరు తాగితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?











ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీర్ణక్రియ సాఫీగా సాగడం,రక్త ప్రసరణను మెరుగు పరచడం ఇలా అనేక లాభాలు ఉన్నాయంట. కాగా అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

మార్నింగ్ లేవగానే ఒక గ్లాస్ గోరువెచ్చటి నీటితో మీరు మీ రోజును ప్రారంభించడం వలన ఇది శరీరంలోని వ్యర్థాలను తొలిగిస్తుందంట. తలనొప్పి, గొంతు సమస్యలు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉశమనం కలిగేలా చేస్తుంది. అలాగే బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. అందుకే ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటిని తాగాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

ఉదయం లేచిన వెంటనే ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన అది మొత్తం ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందంట. ముఖ్యంగా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడమే కాకుండా మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ, ఉబ్బరం వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ సక్రమంగా సాగేలా చేస్తుంది. అందుకే జీర్ణసంబంధ సమస్యలు ఉన్న వారు తప్పకుండా ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగాలంట.

ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన ఇది రక్తప్రసరణను మెరుగుపరుస్తుందంట. అంతే కాకుండా శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. బాడీ టెంపరేచర్‌ను తగ్గిస్తుంది. రాత్రి సమయంలో జీర్ణక్రియ వలన కోల్పోయిన ద్రవాలను నింపడంలో ఇది ఉపయోగపడుతుంది. దీని వలన డీ హైడ్రేషన్ సమస్య రాదు.

చర్మ ఆరోగ్యానికి గోరు వెచ్చటి నీరు చాలా మంచిది. వీటిని ప్రతి రోజూ తాగడం వలన ఇది చర్మాన్ని నిగారింపుగా తయారు చేస్తుంది.మొటిమలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. అలాగే వేడి నీరు శరీరం నుంచి మలినాలను తొలిగించి, చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది. అదే విధంగా చర్మ సమస్యలు రాకుండా కాపాడుతుందంట.

మనస్సుకు ప్రశాంతత : ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన ఇది మనసుకు హాయిని, ప్రశాంతతను ఇస్తుందంట.గోరు వెచ్చటి నీరు తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగడం, రక్త ప్రసరణ మెరుగుపడటం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవు, దీంతో ఇది మనసుకు కాస్త ప్రశాంతతను ఇస్తుంది. అలాగే రోజు గోరు వెచ్చటి నీరు తాగడం వలన చాలా ఉత్సాహంగా ఉంటారంట.

## మొహమాటంతో ఎవరేపని చెప్పినా 'నో' చెప్పలేకపోవతున్నారా?

# జాగ్రత్త.. మీకు పీకల్లోతు కష్టాలు తప్పవంతే..

ఎవరైనా ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా మొహమాటంతో 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా.. కొంత మందికి కాస్త మొహమాటం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎవరైనా సహాయం అడిగినప్పుడు, లేదంటే ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా భయపడిపోయి అన్ని పనులను నెత్తిన వేసుకోవడం వల్ల ఇతరులు దుర్వినియోగం చేసుకునే అవకాశం ఉంది.

అందుకే ప్రతిదానికీ 'ఎస్'అని చెప్పే ఈ అలవాటుకు వెంటనే గుడ్ బై చెప్పాలి. ఒక వేళ ఇలా చెప్పలేకపోతే లేనిపోని సమస్యలను మనకు మనమే కొని తెచ్చుకుంటున్నట్లు అవుతుంది. కాబట్టి వర్క్ ప్రదేశాల్లో అయినా, మన వ్యక్తిగత జీవితాల్లో అయినా 'వద్దు' అని చెప్పాల్సిన సందర్భాల్లో ఖచ్చితంగా చెప్పేయాలి. ముఖ్యంగా కొన్ని సందర్భాల్లో తప్పనిసరిగా 'నో' చెప్పాలి. 'నో' అని చెప్పే అలవాటును పెంపొందించుకోవడం ఎందుకు ఇంత ముఖ్యమో ఇక్కడ తెలుసుకుందాం..




### నో చెప్పడం ఎంత ముఖ్యమో మీకు తెలుసా?

నో చెప్పే అలవాటును పెంపొందించుకోవడం వల్ల మీ ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరగడమే కాకుండా, ఇతరులు మిమ్మల్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది. అందుకే "నో" చెప్పడం చాలా ముఖ్యం.

### మీ విలువను పెంచుతుంది

ప్రతిదానికీ 'ఎస్' అని చెప్పడం మంచి అలవాటు కాదు. మీ సౌలభ్యం ప్రకారం కొన్ని సందర్భాల్లో నో చెప్పడం కూడా నేర్చుకోవాలి. ఇది మీ విలువను, ఆత్మగౌరవాన్ని పెంచుతుంది.

### ఒత్తిడిని నివారించవచ్చు

మీరు బిజీగా ఉన్నప్పుడు.. ఎవరైనా వచ్చి నా కోసం ఈ పని చేయగలరా? అని అడిగితే మీరు 'ఎస్' అని చెబితే మీ పని ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి అధికంగా వర్క్ ఉన్నప్పుడు.. ఎవరు అడిగినా సరే 'నో' అని చెప్పండి. ఇది మీ మానసిక ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

### ఆత్మవిశ్వాసం

ప్రతిదానికీ ఎస్ లేదా నో అని చెప్పడం కూడా కాదు. కొన్ని సందర్భాల్లో కాదు అని చెప్పడం నేర్చుకోవాలి. ఇలా మీరు మీ స్వంత నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఇది మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.

### ఆరోగ్యకరమైన సరిహద్దులు

స్పష్టంగా నో చెప్పడం వల్ల ఇతరులు వారి హద్దులను మీరరు. మీ సరిహద్దులను గౌరవిస్తారు. ఇది మీ కోసం జీవించే అవకాశాన్ని ఇస్తుంది. ముఖ్యంగా, ఇతరులు మిమ్మల్ని వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది.

# కొత్తిమీరతో 12 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..ఈ వ్యాధులకు దివ్యౌషధం..!




యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. మనం వంటల్లో చాలా రకాల ఆకుకూరలు ఉపయోగిస్తాము. వాటిలో అత్యంత ప్రత్యేకమైనది కొత్తిమీర ఆకు. కొత్తిమీరను అనేక సాంప్రదాయ వైద్య విధానాలలో కూడా ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ ఆకులను నమలడం లేదా వాటి నీరు త్రాగడం వల్ల గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీరలో ఉండే విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర రోగనిరోధక శక్తి బాగున్నప్పుడు, జలుబు, దగ్గు, జ్వరం వంటి కాలానుగుణ వ్యాధులు త్వరగా రావు. కొత్తిమీరలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా

కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది.

చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది.

## కొవ్వును వెన్నలాగా కరిగించే బట్టర్ ఫ్రూట్..!

# ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అవాక్కే..



ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి. అవకాడో ఆరోగ్యకరమైన, పోషకాలు అధికంగా ఉండే పండు. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రజలు దీనిని తినడానికి ఇష్టపడరు. మీరు అవకాడోను క్రమం తప్పకుండా తీసుకుంటే, అది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యం బాగుంటే, మీకు డాక్టర్‌తో అవసరమే ఉండదని చెబుతున్నారు. ప్రధానంగా ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అవకాడోలో విటమిన్ వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అవకాడోలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. అవకాడోలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫుడ్. అవకాడో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అవకాడోలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. అవకాడోలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి.

## జ్ఞాపక శక్తి కావాలా? అయితే గిన్నెడు పెరుగులో అర స్పూన్ ఇది కలిపి తిన్నారంటే..




పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల.. పెరుగు ఆరోగ్యానికి మేలు చేస్తుందని అందరికీ తెలిసిన విషయమే. ఇది అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఎముకలను బలపరుస్తుంది. పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. అయితే చక్కెర ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మంది దీనిని తీసుకోవడానికి జంకుతుంటారు. కానీ ఈ విధంగా పెరుగుతో కలిపి చక్కెర తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగుతో చక్కెరను కలిపి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

### పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..

పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం మాత్రమే కాకుండా శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. పెరుగులో చక్కెర కలపడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. అంతే కాదు పెరుగు, చక్కెర మిశ్రమం రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలాగే శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. పిల్లలకు పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని ఇవ్వడం వల్ల వారి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అలసట, ఒత్తిడి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జలుబు, జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోజనం తర్వాత ఒక కప్పు పెరుగులో అర టీస్పూన్ చక్కెర కలిపి తీసుకోవడం వల్ల అసిడిటీ సమస్యల నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు. ఈ విధంగా పెరుగు తీసుకోవడం వల్ల గుండెల్లో మంట సమస్య వెంటనే తగ్గుతుంది. శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే, పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మంచిది. దీని వల్ల శరీరం చల్లబడి, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల శారీరక బలం పెరుగుతుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని తీసుకోవడం మంచి ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి త్వరగా బయటపడవచ్చు. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

## ఇలా తెల్ల శనగలు తింటే.. బరువు,

# షుగర్.. రెండూ తగ్గుతాయట..!



సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. మధుమేహం.. ప్రస్తుతం షుగర్ వ్యాధి కామన్‌గా మారిపోయింది. సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా నేటి రోజుల్లో చాలా మంది ఈ షుగర్ బారిన పడుతున్నారు. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయిందంటే.. దానిని పూర్తిగా నిర్మూలించలేం.. కానీ, సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. రక్తంలోని చక్కర పరిమాణాలు పెరగడంతో పాటు తగ్గడం వంటి సమస్యలకు అనేక కారణాలు ఉండవచ్చు. నిజానికి మంచి ఆహారం తీసుకుంటేనే షుగర్ లెవెల్ ఎల్లప్పుడు కంట్రోల్ గా ఉంటాయి. లేదంటే పెరగడం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అల్పాహారంలో ఎల్లప్పుడూ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహార పదార్థాలు ఎక్కువగా ఉండేటట్టు చూసుకోండి. ఇలాంటివి తింటేనే షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు ప్రతిరోజు తెల్ల శనగలను ఉడికించి తీసుకుంటే మంచి ఫలితాలు పొందుతారు. తెల్ల శెనగల్లు ఐరన్‌తో పాటు పొటాషియం ఎక్కువ, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ కలిగి ఉంటాయి. కాబట్టి రోజు తినడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. తెల్ల శనగలను తినడం వల్ల సులభంగా బరువు కూడా తగ్గొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. ఇది వెయిట్ లాస్ అయ్యేలా చేస్తుంది. అలాగే తెల్ల శనగలను తినడం వల్ల జీర్ణ క్రియ సమస్యలు కూడా పూర్తిగా తగ్గిపోతాయని నిపుణులు తెలుపుతున్నారు.

# స్పోర్ట్స్

## ఓ వైపు గాయం.. అయినా విధ్వంసకర ఇన్నింగ్స్!



కష్టాల్లో ఉన్న జట్టును ఆదుకున్నాడు. గాయంతో పోరాడుతూనే జట్టు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. చేతి వేలి నొప్పితో బాధపడుతూనే ప్రత్యర్థి బౌలర్లను ఊతికారేశాడు. అతడే టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్. లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో పంత్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 112 బంతులు ఎదుర్కొని 8 ఫోర్లు, 2 సిక్స్‌ల సాయంతో 74 పరుగులు చేశాడు. ఓ దశలో సునాయసంగా సెంచరీ మార్క్‌ను అందుకునేటట్లు కన్పించిన పంత్.. దురదృష్టవశాత్తూ రనౌట్ రూపంలో పెవిలియన్‌కు చేరాడు. గాయాన్ని లెక్కచేయని పంత్.. తొలి రోజు ఆట సందర్భంగా పంత్ ఎడమ చేతి వేలికి గాయమైంది. దీంతో అతడు మైదానం నుంచి బయటకు వెళ్లిపోయాడు. రెండో రోజు ఆటలో కూడా పంత్ ఫీల్డింగ్‌కు రాలేదు. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. ఆ తర్వాత ప్రాక్టీస్‌లో కూడా పంత్ చేతి వేలి నొప్పితో బాధపడుతూ కన్పించాడు. దీంతో అతడు బ్యాటింగ్‌కు వస్తాడా రాడా? అన్న సందేహం అందరిలోనూ నెలకొంది. కానీ పంత్ మాత్రం తన గాయాన్ని సైతం లెక్క చేయకుండా బ్యాటింగ్‌కు వచ్చాడు. అప్పటికే జైశ్వాల్, గిల్ వికెట్లను కోల్పోయిన భారత జట్టును పంత్ ఆదుకున్నాడు. కేఎల్ రాహుల్‌తో కలిసి స్కోర్ బోర్డును ముందుకు నడిపించాడు. రాహుల్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 141 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. కానీ అద్భుతంగా ఆడుతున్న సమయంలో రనౌట్ రూపంలో పంత్ మైదానం వీడాల్సి వచ్చింది. ఈ క్రమంలో పంత్‌పై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. శెభాష్ రిషబ్ అంటూ కొనియాడుతున్నారు.

### సెంచరీకి చేరువలో రాహుల్..

మూడో రోజు లంచ్ విరామ సమయానికి భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 248 పరుగులు చేసింది. భారత్ ఇంకా ఇంగ్లండ్ కంటే 139 పరుగుల వెనకంజలో ఉంది. ప్రస్తుతం క్రీజులో కేఎల్ రాహుల్(98) సెంచరీకి చేరువలో ఉన్నాడు.

ఓ వైపు తీవ్రమైన గాయం.. అయినా నేను ఉన్నా అంటూ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి వచ్చాడు. అతడికి తన గాయం కంటే జట్టు గెలవడమే ముఖ్యం. తన వీరోచిత పోరాటంతో

## చూపుడు వేలు నొప్పిని భరిస్తూనే.. లార్డ్స్‌లో యోధుడిలా చెలరేగిన పంత్..!







ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్టు క్రికెట్‌కు విరాట్ కోహ్లీ వీడ్కోలు పలికిన తర్వాత అభిమానులను అలరించే ఆటగాడు ఎవరు? అనే ప్రశ్న తలెత్తింది. కానీ, ఈ ప్రశ్నకు 'నేనున్నాగా' అంటూ సమాధానమిస్తున్నాడు రిషభ్ పంత్ సుదీర్ఘ ఫార్మాట్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగే ఈ వికెట్ కీపర్.. తనదైన విన్యాసాలతో ఫ్యాన్స్‌ను నవ్విస్తుంటాడు. క్రీజులో ఉన్నంత సేపు స్వీప్ షాట్లతో, ఒంటి చేతి సిక్సర్లతో ఆకట్టుకునే పంత్.. లార్డ్స్ టెస్టులోనూ తన మార్క్ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే.. ఈసారి అతడు గాయం తాలుకు నొప్పిని పంటిబిగువున భరిస్తూనే అభిమానులను రంజింపజేశాడు. మూడో రోజు తొలి సెషన్‌లో చకచకా వికెట్లు తీసి భారత్‌ను కష్టాల్లోని నెట్టాలనుకున్న ఇంగ్లండ్ వ్యూహాన్ని పంత్, రాహుల్ ఫలించనీయలేదు. క్రీజులో పాతుకుపోయిన రాహుల్‌కు జోడీగా వైస్ కెప్టెన్ ఆడిన ఇన్నింగ్స్ ఆద్యంతం కనులవిందుగా సాగింది. డ్రింక్స్ బ్రేక్ తర్వాత గేర్ మార్చిన ఈ లెఫ్ట్ హ్యాండర్ కేఎల్ రాహుల్(98 నాటౌట్)తో కలిసి జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. ఇంగ్లండ్ బౌలర్లు సంధించిన షార్ట్ పిచ్ బంతుల్ని దీటుగా ఎదుర్కొన్న పంత్.. ఎడమ చేతి చూపుడు వేలి గాయం నొప్పిని బయటకు కనిపించనీయలేదు. రాహుల్‌తో కలిసి 154 బంతుల్లో 100 రన్స్ రాబట్టి స్కోర్ 200 దాటించాడీ పవర్ హిట్టర్.


రిషభ్ పంత్ (74)

అయితే.. స్టోక్స్ బౌలింగ్‌లో లెగ్ సైడ్ పెద్ద షాట్ ఆడబోగా.. బంతి గాయం తగిలిన చోటనే తాకి ఇబ్బంది పడ్డాడు పంత్. ఫిజియో పరీక్షించి వెళ్లాక.. చివరి బంతిని అమాంతం స్టాండ్స్‌లోకి పంపి 86 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడీ హిట్టర్. తద్వారా ఇంగ్లండ్‌పై 8 సార్లు ఫిఫ్టీ ప్లస్ రన్స్ కొట్టిన రెండో భారత వికెట్ కీపర్‌గా రికార్డు నెలకొల్పాడు. అతడికంటే ముందు దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీ ఈ ఫీట్ సాధించాడు. హాఫ్ సెంచరీ తర్వాత బషీర్ ఓవర్లో సిక్సర్‌తో రెచ్చిపోయిన పంత్.. లంచ్‌కు ముందు అనూహ్యంగా సింగిల్ తీయబోయి స్టోక్స్ త్రోకు బలయ్యాడు. అప్పటిదాకా తనవైన షాట్లతో భారత ఫ్యాన్స్‌కు థ్రిల్ పంచిన పంత్.. నిరాశగా డగౌట్ చేరాడు. దాంతో నాలుగో వికెట్ 141 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అయినా సరే లార్డ్స్ మైదానంలో అతడు చేసిన 74 పరుగులు సెంచరీ కన్నా విలువైనవి అంటున్నారు విశ్లేషకులు.

# సినిమా చిత్రం

## పూజా హెగ్డే వర్సెస్ కియరా అద్వాని..?





తెర మీద గ్లామర్ షో చేసే అందాల భామలు తమకు వచ్చిన ఈ ఛాన్స్ ని పర్ఫెక్ట్ గా వాడుకోవాలని ఫిక్స్ అవుతారు. ఆల్రెడీ తమకున్న ఒక గ్లామర్ ఇమేజ్ ని మరింత పెంచుకునే ప్రయత్నం చేస్తారు. ఈ క్రమంలో వారు చేసే సినిమాల్లో స్పెషల్ గా కనిపించాలని.. గ్లామర్ తో అదరగొట్టాలని చూస్తారు. ఐతే లేటెస్ట్ గా ఇద్దరు అందాల భామలు ఒకేసారి తమ గ్లామర్ తో మెప్పించాలని చూస్తున్నారు. ఒకేరోజు రిలీజ్ అవుతున్న రెండు సినిమాల్లో ఇద్దరు భామల స్కిన్ షో హంగామా స్పెషల్ డిస్కషన్ గా మారింది. ఆగష్టు 14న వెండితెర మీదకు రెండు భారీ సినిమాలు వస్తున్నాయి. అందులో ఒకటి సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కూలీ కాగా మరొకటి ఎన్టీఆర్, హృతిక్ రోషన్ చేస్తున్న వార్ 2. ఈ రెండు సినిమాలు దేనికదే ప్రత్యేకం అనిపించేలా ఉన్నాయి. వార్ 2 లో కియరా అద్వాని హీరోయిన్ గా నటిస్తుంది. సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన టీజర్ చూస్తే కియరా బికిని షో నెక్స్ట్ లెవెల్ అనిపించేసింది. వార్ 2 లో కియరా గ్లామర్ షో ఆడియన్స్ కి నిద్రపోనివ్వదు అనిపించేలా ఉంది. మరోపక్క రజినీకాంత్ కూలీ సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్డే గ్లామర్ షో



స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచేలా ఉంది. కూలీ సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేసింది. మూవీలో శృతి హాసన్ హీరోయిన్ కాగా కూలీ ప్రమోషన్స్ మాత్రం పూజా హెగ్డే సాంగ్ తో మొదలు పెట్టారు. మోనికా అంటూ వచ్చిన ఈ సాంగ్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. మోనికా సాంగ్ లో పూజా హెగ్డే రెడ్ అవ్ట్ ఫిట్ లో అందాల రచ్చ చేస్తుంది. సో కూలీలో పూజా హెగ్డే, వార్ 2 లో కియరా అద్వాని ఇద్దరు కూడా గ్లామర్ షోతో ఆడియన్స్ కి మంచి స్టఫ్ ఇచ్చేలా ఉన్నారు. పూజా హెగ్డేకి ఆల్రెడీ సౌత్ లో బీభత్సమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అమ్మడు థై షో చేసిన సినిమా మాక్సిమం వర్క్ అవుట్ అయ్యింది. సో తప్పకుండా పూజా బేబ్ కి కూలీ కలిసి వచ్చేలా ఉంది. ఇక వార్ 2 కోసం కియరా కూడా అదరగొట్టేసిందని టాక్. ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీతో ఉంది సినిమా ప్రమోషన్స్ కి రాలేదు కానీ సినిమాలో కియదా గ్లామర్ షోతో ఆడియన్స్ ని మెప్పించేలా ఉంది. ఈ ఇద్దరు చేసిన స్కిన్ షోతో సినిమాకు ఎంతో కొంత మైలేజ్ వచ్చేలా చేస్తారని చెప్పొచ్చు.

## దేవా కట్ట మయసభ ఎప్పుడంటే..?

ఇక టీజర్ విషయానికి వస్తే ఆయన చెప్పినట్టుగానే 1975 లో జరిగిన కొన్ని యదార్ధ సంఘటనను రిఫరెన్స్ గా తీసుకుని ఈ కథను అందులోని పాత్రలను టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్స్ లో ఒకరైన దేవా కట్ట తన రెండు దశాబ్దాల కెరీర్ లో తీసింది ఐదు సినిమాలే కానీ ఆయనంటే తెలుగు ఆడియన్స్ కి ఒక ప్రత్యేకమైన అభిమానం. వెన్నెల, ప్రస్థానం, రిపబ్లిక్ ఇలా తన మార్క్ సినిమాలతో ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేశారు దేవా కట్ట. ప్రస్తుతం ఆయన మయసభ అంటూ ఒక వెబ్ సీరీస్ తో రాబోతున్నారు. యుద్ధం నీ ధర్మం అంటూ ఈ మయసభ వెబ్ సీరీస్ ని ప్రమోట్ చేస్తున్నారు. ఈ వెబ్ సీరీస్ ని సోనీ లివ్ లో రిలీజ్ చేస్తున్నారు. సినిమాల్లోనే తన ప్రత్యేకత చూపించిన దేవా కట్ట ఈ వెబ్ సీరీస్ తో కూడా తన మార్క్ మేకింగ్ అండ్ విజువల్ వండర్ ని ఆడియన్స్ కి చూపిస్తారట. ఈ వెబ్ సీరీస్ అంతా కూడా 1975 లో సాగిన కథ గా కొన్ని సంఘటన ప్రేరణతో ఈ సీరీస్ తెరకెక్కిస్తున్నారట. %ూశ్రీంశీ =ఝుం% - అవకాశం పేరిట మునగచెట్టుక్కిస్తారంతే! మయసభ వెబ్ సీరీస్ లో స్నేహం, ఆశయం, పోటీ ఇలా అన్ని కథలు ఉంటాయి. ఈ ప్రయాణాన్ని మీరు ఆనందిస్తారంటూ డైరెక్టర్ దేవా కట్ట తన సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.





అందులోని పాత్రలను తీర్చిదిద్దారు. తప్పకుండా మయసభ సీజన్ 1 సంథింగ్ స్పెషల్ గా ఉండేలా ఉంది. మయసభ సీజన్ 1 రైజ్ ఆఫ్ ది టైటాన్స్ అంటూ రాబోతుంది. ఇది ఎలా ఉండబోతుంది అన్నది టీజర్ లోనే చూపించారు. %ూశ్రీంశీ =ఝుం% - పూజా హెగ్డే వర్సెస్ కియరా అద్వాని..? దేవా కట్ట ప్రత్యేకంగా చాలా ఆసక్తితో ఈ వెబ్ సీరీస్ దర్శకత్వం వహించారు. ఈ సీరీస్ కు అన్నీ తానై చివరకు

అంతేకాదు ఈ వెబ్ సీరీస్ ఆగష్టు 7న సోనీ లివ్ లో రాబోతుంది. దేవా కట్ట మయసభ మరోసారి ఆయన ప్రస్థానం సినిమా రోజులను గుర్తు చేసేలా ఉంది. ఇక టీజర్ విషయానికి వస్తే ఆయన చెప్పినట్టుగానే 1975 లో జరిగిన కొన్ని యదార్ధ సంఘటనను రిఫరెన్స్ గా తీసుకుని ఈ కథను

నిర్మాతగా కూడా ఆయన వ్యవహరించారు. మరి ఈ సీరీస్ తో దేవా కట్టా సూపర్ కంబ్యాక్ ఇస్తారేమో చూడాలి. దీనితో పాటు సూపర్ స్టార్ మహేష్, రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న సినిమాకు కూడా దేవా కట్ట డైలాగ్స్ అందిస్తున్నట్టు తెలుస్తుంది.

## విశ్వంభర వీఎఫ్ఎక్స్..



చిరు సలహా ఇచ్చారట! అయితే ఇప్పటికే పలుమార్లు సినిమా విడుదల వాయిదా పడడంతో తొలుత దీనిపై ఓ సలహా ఇచ్చారంట. మెగాస్టార్ చిరంజీవి లీడ్ లో నటిస్తున్న సోసియో ఫాంటసీ విశ్వంభర సినిమా డిలే అవుతూ వస్తోంది. అయితే చాలా కాలం తర్వాత మెగాస్టార్ ఫాంటసీ జానర్ లో చేస్తుండడంతో ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎన్నో రోజుల నుంచి ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. బింబిసార ఫేమ్ వశిష్ట మల్లిడి ఈ సినిమాకు దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సినిమాలో భారీ స్థాయిలో గ్రాఫిక్స్, హై విజువల్స్ ఉండడంతో సినిమా ఆలస్యం అవుతోంది. ఇప్పటికే పలుమార్లు సినిమా వాయిదా పడింది. కొత్త రిలీజ్ డేట్ మేకర్స్ ఇంకా ప్రకటించలేదు. దీని విడుదలపై ఇంకా ఒక క్లారిటీ రాలేదు. అయితే ఇప్పుడు మెగా ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్. తాజాగా విశ్వంభం వీఎఫ్ ఎక్స్, గ్రాఫిక్స్ పనులు పూర్తైనట్లు తెలుస్తోంది. - ఈసారి బిగ్ బాస్ కంటెస్టెంట్స్.. పెద్ద పెద్ద వాళ్లనే..! హీరో చిరంజీవి కూడా స్వయంగా సినిమా ఫైనల్ కట్ ను చూశారట. వీఎఫ్ ఎక్ క్వాలిటీ చూసి అద్భుతంగా ఉందని, ఔట్ పుట్ హాలీవుడ్ రేంజ్ లో ఉందని చిరు మూవీ టీమ్ ను అభినందించినట్లు తెలిసింది. గ్రాఫిక్స్ విషయంలో ఆయన ఫుల్ సంతృప్తి చెందినట్లు సమాచారం. అలాగే సినిమా విడుదలకు కూడా చిరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అయితే ఇప్పటికే పలుమార్లు సినిమా విడుదల వాయిదా పడడంతో తొలుత దీనిపై ఓ సలహా ఇచ్చారంట. గ్రాఫిక్స్, విజువల్స్ పనులు పూర్తయ్యే వరకు రిలీజ్ డేట్ ప్రకటించ వద్దని మేకర్స్ కు చెప్పారని తెలుస్తోంది. ఇప్పుడు విజువల్స్ పనులు పూర్తి కావడం వల్ల మెగాస్టార్ రిలీజ్ డేట్ కు ఓకే చెప్పారంట. దీంతో మేకర్స్ కూడా కొత్త రిలీజ్ తేదీ సెర్చింగ్ లో ఉన్నారట. %ూశ్రీంశీ =ఝుం% - అవకాశం పేరిట మునగచెట్టుక్కిస్తారంతే! కాగా విశ్వంభర గ్రాఫిక్స్ పనులు ఫేమస్ సంస్థ బాధ్యతలు చూస్తున్నట్లు తెలిసింది. అయితే సినిమా భారీ స్థాయిలో తెరకెక్కుతుండడంతో వీఎఫ్ ఎక్స్ కు ఎక్కువ సమయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే గతంలో మేకర్స్ రిలీజ్ చేసిన వీడియో గ్లింప్స్ మిస్ ఫైర్ అయిన సంగతి తెలిసిందే. అందుకే ఆలస్యం అయినా ప్రేక్షకులకు నాణ్యమైన ఔట్ పుట్ ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో మేకర్స్ ఉన్నారు. ఇక ఇటీవల సినిమా నుంచి ఓ పాట కూడా రిలీజ్ చేశారు. ఈ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ త్రిష, మృణాల్ ఠాకూర్, అషికా రంగనాథ్ ఆయా పాత్రల్లో నటిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై వంశీ, విక్రమ్, ప్రమోద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు కెరీర్ లో జగదేకవీరుడు అతిలోకసుందరి, అంజి తర్వాత ఫాంటసీ జానర్లో వస్తున్న సినిమా ఇది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com